
# శుభోదయం!

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 2 | సంచిక : 289 | ఎడిటర్ : వి. శ్రీనివాసరావు | పేజీలు :8 | శనివారం 10 జనవరి 2026


## గత పాలకుడి పాలన.. ప్రస్తుత పాలనను
# గమనించండి



- ఆయన బొమ్మలు సర్వే రాళ్లపై ముద్రించేందుకు రూ.660 కోట్లు ఖర్చు
- పట్టాదారు పాస్ పుస్తకాలపై ఆయన ఫోటో వేసుకోదానికి మరో రూ.22 కోట్లు
- సముద్రంలోకి వెళ్లే నీళ్ల విషయంలో రెండు రాష్ట్రాల మధ్య గొడవలు ఎందుకు?
- పాసు పుస్తకాల పంపిణీలో ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబు నాయుడు

**రాయవరం**

ప్రభుత్వం ముద్రించిన పట్టాదారు పాస్ పుస్తకంతో మీ ఆస్తిపై మీకు పూర్తి భరోసా వస్తుంది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. తూర్పు గోదావరి జిల్లా రాయవరం గ్రామంలో శుక్రారం ఏర్పాటు చేసిన మీ భూమి మీ హక్కు పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో రైతులకు సీఎం పట్టాదార్ పాసు పుస్తకాలను పంపిణీ చేశారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో సీఎం మాట్లాడుతూ.. రీసర్వే పూర్తి అయిన 6688 గ్రామాల్లోని భూములకు సంబంధించి 22.33 లక్షల పాస్ పుస్తకాలను సిద్ధం చేశాం. సర్వే చేసిన రికార్డులను మరోమారు తనిఖీ చేసి రైతులు చెప్పిన వివరాలు కూడా నమోదు చేసుకుంటున్నాం. ఈకేవైసీ పూర్తి అయ్యాకే పాస్ పుస్తకం ముద్రించి జారీ చేస్తాం. ఎక్కడా అవినీతి లేకుండా, పెత్తనం లేకుండా మీ భూమి మీ హక్కు పట్టాదారు పాస్ పుస్తకాలను గ్రామ సభ ద్వారా ఇస్తున్నాం. ఈ పట్టాదారు పాస్ పుస్తకాలను జారీ చేసే విషయంలో ఎమ్మెల్యేలు, ఎంపీలు ప్రజాప్రతినిధులు, అధికారులు బాధ్యత తీసుకోవాలి. క్షేత్రస్థాయి వరకూ రీసర్వే పూర్తైన గ్రామాల్లో పట్టాదారు పాస్ పుస్తకాల - మిగతా3లో



## భారత విదేశాంగ విధానం ఊగిసలాడుతోంది

- ట్రంప్ వ్యాఖ్యలపై మోదీ మౌనం సరికాదు!
- చైనా కంపెనీలకు ప్రభుత్వ కాంట్రాక్టుల యోచనపై ఖర్గే ఫైర్
- గల్వాన్‌లో అమరులైన సైనికులను మోదీ అవమానించారు
- చైనాకు భారత ప్రధాని క్లీన్‌చిట్ ఇచ్చారు
- ఇప్పుడు చైనా కంపెనీలకూ రెడ్ కార్పెట్ పరుస్తున్నారు
- ధ్వజమెత్తిన కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే

### ఆరోగ్యాంధ్రప్రదేశ్ నిర్మాణంలో
## అంతా భాగస్వామ్యం కావాలి

- ఓపీ, ఐపీ, ఇతర సేవలు పెరిగాయి..
- రోగులు అధిక శాతం ప్రభుత్వ ఆస్పత్రులకు వచ్చేలా చేయగలిగాం
- దాక్టర్లు, మందులు, సిబ్బంది అందుబాటులో ఉంటున్నారు
- కింది స్థాయిలో 28శాతం అవినీతి ఉందని తెలుస్తోంది



**విజయవాడ**

ఆరోగ్యాంధ్రప్రదేశ్ నిర్మాణంలో అందరూ భాగస్వామ్యం కావాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఏపీ వ్యాప్తంగా అన్ని ఆస్పత్రుల సూపరింటెండెంట్‌లు, బోధనాస్పత్రుల ప్రిన్సిపాళ్లతో మంత్రి.. ఒక రోజు వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు కీలక సూచనలు చేశారు. మెరుగైన ఆరోగ్య సేవలు, నాణ్యమైన వైద్య, విద్య అందించాలని దిశానిర్దేశం చేశారు. క్షేత్రస్థాయిలో వైద్య రంగంలో ప్రతికూలతలు ఎదుర్కొంటూనే సేవలందించాల్సి - మిగతా3లో



### గాజాలో
## పాక్ సైన్యం వద్దు... నమ్మకం లేని దేశాలతో పనిచేయలేం

- గాజాలో శాంతి పరిరక్షణ దళంలో పాకిస్థాన్ పాత్రను తిరస్కరించిన ఇజ్రాయెల్
- నమ్మకం, దౌత్య సంబంధాలు లేని దేశాలతో కలిసి పనిచేయలేమని స్పష్టీకరణ
- హమాస్‌కు పాక్ ఉగ్రసంస్థలతో సంబంధాలున్నాయని ఇజ్రాయెల్ ఆరోపణ
- ముందు హమాస్‌ను పూర్తిగా నిర్మూలించాకే పునర్నిర్మాణం అంటున్న ఇజ్రాయెల్

## 'బీజేపీ అంటే భ్రష్ట జనతా పార్టీ'



- డబుల్ ఇంజిన్ ప్రభుత్వాలపై రాహుల్ ఫైర్
- పేదలు, కార్మికులు, మధ్యతరగతి ప్రజల అభివృద్ధిలో డబుల్ ఇంజిన్ ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆరోపణ
- బీజేపీలో పై నుంచి కింది స్థాయి వరకు అవినీతి, అధికార దుర్వినియోగం వ్యాప్తి చెందింది



## మోదీ ఫోన్ చేయలేదన్న అమెరికా వ్యాఖ్యలపై స్పందించిన భారత్

- మోదీ, ట్రంప్ ఎనిమిదిసార్లు ఫోన్‌లో సంభాషించుకున్నారన్న భారత్
- పరస్పర ప్రయోజనం చేకూర్చే వాణిజ్య ఒప్పందం కోసం ఐరుపక్షాలు సంప్రదింపులుజరిపాయని వెల్లడి
- పలుమార్లు ఒప్పందానికి దగ్గరగా వచ్చామన్న భారత్

### మైనింగ్ రంగంలో ప్రపంచ దేశాలపై ఆధారపడే
## పరిస్థితిని మారుద్దాం




- క్రిటికల్ మినరల్స్ రంగంలో వేల్యూ యాడెడ్ పరిశ్రమలు రావాలి
- ఏపీ ఇసుక నిర్వహణ వ్యవస్థకు ' ఓఎంఐఏ సిల్వర్ అవార్డు' ప్రభుత్వ పనితీరుకు నిదర్శనం
- గుజరాత్‌లో నిర్వహించిన రాష్ట్రీయ ఖానిజ్ చింతాన్ షివర్ 2026లో మంత్రి కొల్లు రవీంద్ర

**అమరావతి**

దేశానికి అవసరమైన క్రిటికల్ మినరల్స్ కోసం ప్రపంచంపై ఆధారపడకుండా ఇక్కడే తయారు చేసుకున్నప్పుడే ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చిన స్వయం సమృద్ధి, ఆత్మనిర్భర్ భారత్ నినాదం సాకారం చేసుకునే అవకాశం కలుగుతుందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు - మిగతా3లో

## ఘోర ప్రమాదం.. బస్సు లోయలో పడి ఏడుగురు మృతి



## దేశంలో ఆందోళనలు... ట్రంప్‌పై ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ తీవ్ర ఆగ్రహం

- ఇతర దేశాలకు చెప్పే ముందు సొంత దేశంపై దృష్టి సారించాలని ట్రంప్‌కు సూచన
- విదేశీ శక్తుల చేతుల్లో కిరాయి సైనికుల్లా వ్యవహరించే వారిని సహించేది లేదని హెచ్చరిక
- ఇతర దేశాధ్యక్షుడిని సంతోష పెట్టేందుకు సొంత వీధులను నాశనం చేస్తున్నారని ఆగ్రహం

### ఆచారం, సంప్రదాయం..
# సంక్రాంతి

- సంక్రాంతి గొప్పదనాన్ని భావి తరాలకు తెలిపేలా పండుగ చేసుకుందాం
- కులాల మధ్య చిచ్చు పెడితే ఉపేక్షించను
- పిఠాపురం ప్రజల మధ్య డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్
- పలుకరిస్తూ ఆనందంగా ముందుకు సాగిన పవన్ కళ్యాణ్



**పిఠాపురం**

ఆచారం.. సంప్రాదాయం కలగలిపి సంక్రాంతి అని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. తన నియోజకవర్గం పిఠాపురం ప్రజలని కలుసుకునేందుకు ఆయన శుక్రవారం పట్టణంలో క్షేత్ర స్థాయి పర్యటన చేపట్టారు. కాలినడకన ప్రజల వద్దకు వెళ్లి, వారితో ముచ్చటిస్తూ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పలువురి నుంచి వినతిపత్రాలు స్వీకరించారు. పిఠాపురం ప్రజల నుంచి వచ్చిన అర్జీల పరిష్కారానికి తక్షణం చర్యలు తీసుకోవాలని అక్కడికక్కడే అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా పిఠాపురం పట్టణ పోలీస్ స్టేషన్ ను పవన్ కళ్యాణ్ పరిశీలించారు. అనురాగాలకు నిలువటద్దాలు. వాటి మూలాలను, గొప్పతనాన్ని ముందుకు తీసుకెళ్లాలి తప్ప - మిగతా3లో

# మిర్చి రైతులకు నష్టపరిహారం, పంటల బీమా వర్తింప చేయాలి

**రైతు నేత కెవివి ప్రసాద్**

నందిగామ, నియోజకవర్గం ప్రతినిధి - వెంకట లక్ష్మీ (శుభోదయం న్యూస్):



నల్ల తామర తెగులు వల్ల నష్టపోయిన మిర్చి రైతులను ఆదుకోవాలి ప్రతి ఎకరానికి రూ. 75 వేలు నష్టపరిహారం చెల్లించాలి–పంటల బీమా వర్తింప చేయాలి–రైతు నేత కెవివి ప్రసాద్ డిమాండ్ చేశారు.నల్ల తామర తెగులు వల్ల పంటలు దెబ్బతిని నష్టపోయిన మిర్చి రైతులకు ప్రతి ఎకరానికి రూ.75 వేలు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే వి వి ప్రసాద్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఖరీఫ్ లో వేసిన మిర్చి పంటకు అనేక తెగుళ్ల సోకి మిర్చి పంట దెబ్బతిని తీవ్రంగా రైతాంగంనష్టపోయారని ,రైతాంగాన్ని ఆదుకోవడానికి ఎటువంటి చర్యలు చేపట్టకపోవడం బాధాకరమన్నారు ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేవివి ప్రసాద్ ఆంధ్రప్రదేశ్ కౌలురైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జమలయ్య, యన్ టి ఆర్ జిల్లా రైతు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు మల్నీడు యల్లమందారావు, చుండూరు సుబ్బారావు తదితర ప్రతినిధి బృందం ఎన్టీఆర్ జిల్లా నందిగామ మండలం రామిరెడ్డిపల్లి గ్రామంలో దెబ్బతిన్న మిర్చి పంటలను పరిశీలించారు. గత రెండు నెలల నుండి మిర్చి పంటకు నల్లతామర, బొబ్బర, ఎండు తెగుళ్ల సోకి పంటలు దెబ్బతిన్నట్టు ప్రతినిధి బృందానికి రైతులు చెప్పారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దెబ్బతిన్న మిర్చి పంటలకు నివారణ చర్యలు చేపట్టకు పోవడం బాధాకరమన్నారు. ఇప్పటికే ఎకరానికే రూ.1.30 లక్షలు పెట్టుబడి పెట్టారని,దీంతో పాటు మరో రూ.25 వేలు కౌలుచెల్లించి సాగు చేసిన మిర్చి రైతులకు కనీస ఖర్చులు వచ్చే ఆవకాశం లేదన్నారు. రెండు,మూడు క్వింటాళకు మించి దిగుబడి వచ్చే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెగుళ్ల నివారణ కోసం పురుగు మందులు విపరీతంగా పిచికారీ చేయడం, ఎరువుల వాడటం వల్ల భారం మరింత పెరిగి నష్టపోయారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అవసరమైన పురుగుమందులను ఉచితంగా అందించి పంటలు రక్షించాలని డిమాండ్ చేశారు. నష్టపోయిన పంటలకు బీమా పరిహారం వర్తింపచేయాలని కోరారు.రాష్ట్రంలో పండించిన ఏ పంటకు కూడా మద్దతు ధర దగ్గకపోవడం వల్ల రైతాంగం ఆర్థికంగా నష్టపోతున్నారని, ప్రస్తుతం మిర్చి పంటకు కూడా గిట్టుబాటు ధర లేకపోవడంతో సాగు భారం పెరిగి రైతులు కృంగిపోతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ధరల స్థిరరికరణ నిధిని ఉపయోగించి అన్ని పంటలను మద్దతు ధరలకు కొనుగోలు చేసేలా చర్యలు చేపట్టాలని, లేకపోతే రైతాంగంతో ఆందోళనకు సిద్ధపడతామని హెచ్చరించారు. ఆంధ్రప్రదేశ్ కౌలు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జమలయ్య మాట్లాడుతూ మిర్చి పండించే రైతులలో 90 శాతం మంది కౌలు రైతులేనని ప్రతి ఏడాది ఎరువులు, పురుగుమందులు, విత్తనాలు,దుక్కి తదితర వాటి రేట్లు పెరిగి సాగు భారంగా మారిందన్నారు. మిర్చి పంటలకు మద్దతు ధర ప్రకటించి చట్టబద్ధత కల్పించాలన్నారు.

# శ్రీవారు కొలువైన తిరుమల కొండను అపవిత్రం చేస్తున్నా ఇరు పార్టీలు

ఏపీ బ్యూరో ఇంచార్జ్ - ఉమాశంకర్ శర్మ (శుభోదయం న్యూస్) :

తిరుమలలో మద్యం బాటిళ్ల వ్యవహారం టీటీడీ పాలకమండలి ఛైర్మన్ బీఆర్ నాయుడిపై తీవ్ర విమర్శలకు దారి తీసింది. ఈ ఘటనకు బాధ్యులుగా టీటీడీ అధికారులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా, ఓ మీడియా ప్రతినిధిని చూపెడుతూ మీడియా ప్రతినిధిని అరెస్ట్ చేశారు. ఆయన అరెస్ట్ అయిన తర్వాత పరిణామాలు శరవేగంగా మారుతున్నాయి. దీనిపై వైయస్ఆర్ సీపీ ఎదురుదాడికి దిగింది. బీఆర్ నాయుడుకు సవాల్ విసిరింది. సీసీటీవీకి సంబంధించిన పూర్తి ఫుటేజీని విడుదల చేయాలని డిమాండ్ చేసింది. మద్యం బాటిళ్లను తీసుకొచ్చి ఇక్కడ పడేసి ఫోటోలు, వీడియోలు తీసి సోషల్ మీడియాలో హల్చల్ చేశారని ఆరోపిస్తూ వైసీపీ సోషల్ మీడియా మీద చిందులేస్తూ మీడియా ప్రతినిధిని అరెస్టు చేశారు. తిరుమలలో భక్తుల మనోభావాలను గాయపరిచేలా వ్యవహరించారని, టీటీడీ, ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టాలనే ఉద్దేశంతో భూమన కరుణాకర్ రెడ్డి తన ప్రైవేట్ సైన్యంతో నిత్యం అసత్య ప్రచారాలు చేశాడని బీఆర్ నాయుడు ఆరోపించిన విషయం తెలిసిందే. ఇటీవల టీటీడీలో జరిగిన ఘటనలో కరుణాకర్ రెడ్డి పాత్రపై సమగ్ర విచారణ చేపట్టాలని పోలీసులను కోరుతున్నానని అన్నారు. బీఆర్ నాయుడు చేసిన ఈ విమర్శలకు తాజాగా భూమన స్పందించారు. బీఆర్ నాయుడు నిజంగానే భక్తిపరుడే అయితే మొత్తం సీసీ కెమెరా ఫుటేజ్ బయటపెట్టాలని డిమాండ్ చేశారు. ఒకవేళ నిజంగానే మద్యం బాటిళ్లను వైయస్ఆర్ సీపీ సోషల్ మీడియా అక్కడ పెట్టుంటే టీటీడీ భద్రత ఏమైందని భూమన కరుణాకర్ రెడ్డి ప్రశ్నించారు. అలిపిరి వద్ద ఉన్న చెక్ పోస్ట్, టోల్ గేట్, టాస్క్ ఫోర్స్ సిబ్బందిని దాటుకుని మద్యం బాటిళ్లు తిరుమల కొండపైకి చేరేవరకు చూస్తూ ఎలా ఉన్నారని ఎందుకు పట్టుకోలేకపోయారని భూమన నిలదీశారు. తిరుమల నిఘా వ్యవస్థ కూడా ఏమైందని భూమన ప్రశ్నించారు. నిఘా వ్యవస్థ నిద్రపోతోండటం వల్లే పవిత్రమైన తిరుమల కొండమీద ఎటువంటి సమస్యలు తలెత్తుతున్నాయని విమర్శించారు. బీఆర్ నాయుడుకు చెందిన ప్రైవేట్ సైన్యం, దళారీ సేన తిరుమల కొండపై రాజ్యమేలుతోందని, వాళ్లే అక్కడ తాగి పడేసి ఉండొచ్చని



భూమన కరుణాకర్ రెడ్డి ఆరోపించారు. కొండపై బీఆర్ నాయుడి అరాచకాలకు అంతెక్కడుందని అన్నారు. ఛానల్ కు అడ్వర్టయిజ్మెంట్లు ఇచ్చే వారికి దర్శనాలు చేయిస్తోన్నాడని, వారందరూ తాగి పడేసి ఉండొచ్చని భూమన ధ్వజమెత్తారు. ఇలా ఇరు పార్టీలకు చెందిన నేతలు ఒకరిపై ఒకరు నిందలు వేసుకుంటూ తిరుమల శ్రీవారు కొలువైన ఏడు కొండలను అపవిత్రం చేస్తున్నారని ఇక తిరుమల కొండను శ్రీవారే రక్షించుకోవాలంటూ భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తూ స్వామి వారిని వేడుకుంటున్నారు.

# అధికార పార్టీకి అధికారులు కార్యకర్తల్లా వ్యవహరిస్తున్నారు

**: పేర్ని నాని**

ఏపీ బ్యూరో ఇంచార్జ్ - ఉమాశంకర్ శర్మ (శుభోదయం న్యూస్) :

కూటమి నేతలపై మరో మారు మాజీ మంత్రి వైసీపీ సీనియర్ నేత పేర్ని నాని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రభుత్వ తీరుపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. పార్టీ కార్యకలాపాల విషయంలో అధికారులు అధికార పార్టీకి కార్యకర్తల్లా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు చేశారు. మచిలీపట్నంలో వైసీపీ సమావేశం పెట్టుకుంటే కాగితాలే ఇవ్వలేదని మున్సిపల్ కమిషనర్ చెప్పడం హాస్యాస్పదమన్నారు. అధికారులు ప్రభుత్వ ఉద్యోగులుగా కాకుండా, పార్టీ నాయకులుగా, కార్యకర్తలుగా పని చేస్తున్నారంటూ ధ్వజమెత్తారు. హైకోర్టు తీర్పులు వచ్చినా కూడా మంత్రి కొల్లు రవీంద్రకు మించి ఎవ్వరూ లేరన్నట్లుగా కమిషనర్ వ్యవహరించిన తీరు కనిపిస్తోందని విమర్శించారు. హైకోర్టు చీఫ్ జస్టిస్ జాగ్రత్త, జైలుకు పంపుతానని హెచ్చరించారంటే కమిషనర్ ఎంత పొగరుగా వ్యవహరించారో అర్థమవుతోందన్నారు. మంత్రి కొల్లు రవీంద్రపై అవినీతి ఆరోపణలు వస్తేనే కమిషనర్ చర్యలు తీసుకుంటారా అని పేర్ని నాని ప్రశ్నించారు. మీ మంత్రి పదవి పోతే ఏసీబీ కి ఫిర్యాదు చేస్తేనే స్పందిస్తారా. దీనిపై మంత్రి సమాధానం చెప్పాలన్నారు. అధికారుల్ని ఉద్దేశించి, ప్రజల పన్నులతో జీతాలు తీసుకుంటున్నారని పాలేరుల్లా పని చేయొద్దని బ్రిటిష్ కాలంలో తొత్తులుగా మారిన వాళ్లను ప్రజలు ఏం చేశారో గుర్తుంచుకోండని పేర్ని నాని హెచ్చరించారు. రేపు ప్రజలే మీలాంటి అధికారుల్ని పీకేస్తారంటూ హెచ్చరించారు. ఇక అదే తడువుగా ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్‌పై కూడా తీవ్ర విమర్శలు చేశారు. ప్రజల ఆస్తుల్ని దోచుకోవడానికి చంద్రబాబు, లోకేష్ బరితెగించారు. లోకేష్ '99 రూపాయలు కాదు. అర్ధరూపాయికైనా ఇస్తానని మాట్లాడటం సిగ్గుచేటు అని నిలదీశారు. హెరిటేజ్ ఆస్తులు రూపాయికి ఇస్తారా లోపల ప్రొడక్ట్స్ పావలాకు ఇస్తారా. ప్రజల సొమ్ము పంచుకుని తినేస్తారా అంటూ ఘాటు విమర్శలు చేశారు. నదీ పరివాహక ప్రాంతాల్లో వేలకోట్లు ఖర్చు చేసి మునిగిపోయే నిర్మాణాలు కట్టడం కన్నా విజయవాడ – గుంటూరు మధ్య నిర్మిస్తే ప్రజలే ఇళ్లు నిర్మించుకుంటారని జగన్ చెప్పారని అభివృద్ధి గురించి మాట్లాడితే దాన్ని వక్రీకరిస్తున్నారని పేర్ని నాని అన్నారు. అమరావతిలో వర్షాలు వస్తే తుమ్మ చెట్లు తీసేయడానికి, నీళ్ల తోడేయడానికి



వందలకోట్లు ఖర్చు పెడుతున్నారు. వెయ్యి కోట్లతో మిషన్లు కొనుగోలు చేస్తామంటున్నారు. అదే నిధులతో సరైన ప్రదేశంలో నిర్మాణాలు చేస్తే ప్రజలకు మేలు జరుగుతుందని జగన్ చెప్పారు. కానీ ప్రభుత్వానికి అభివృద్ధి కంటే ప్రచారమే ఎక్కువ అని విమర్శించారు. చివరగా జగన్ మాట్లాడితేనే నోరు తెరుస్తారు. చంద్రబాబు, లోకేష్, మంత్రులు అబద్ధాలు మాట్లాడితే నోరు మెదపరు. ప్రభుత్వానికి ప్రజలే వాతలు పెట్టే రోజు దగ్గరలో ఉంది. ప్రజల ఆస్తులపై మదంతో మాట్లాడే వారికి జనం తగిన బుద్ధి చెబుతారంటూ పేర్ని నాని హెచ్చరించారు.

## రాచాయపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సంక్రాంతి సంబరాలు....

గోపవరం మండలం, రిపోర్టర్ నాగేంద్ర (శుభోదయం న్యూస్ న్యూస్):

సంక్రాంతి పండుగ సందర్భంగా ఆంధ్రప్రదేశ్, పాఠశాలల్లో సంబరాలు ఘనంగా నిర్వహించడం జరిగినది, ఇందులో భాగంగా గోపవరం మండలం రాచాయపేట గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి, రంగవల్లులు వేసి, భోగి మంటలు వేసి, హరిదాసు, పగటి వేషగాళ్ళ వేషధారణలతో పండుగను ఆనందంగా జరుపుకుంటున్నారు, ప్రభుత్వం జనవరిలో 9 రోజుల పాటు సెలవులు ప్రకటించాయి, వీటిలో కొన్ని పాఠశాలలు సెలవులకు ముందే ముందస్తు



సంబరాలు నిర్వహిస్తున్నాయి, ఈ వేడుకల్లో గాలిపటాల పోటీలు, సాంప్రదాయ ఆటలు నిర్వహించడం జరిగింది.

## కంచికచర్ల తహసీల్దార్ కార్యాలయంలో అగ్నిప్రమాదం.

ఎన్టీఆర్ జిల్లా(శుభోదయం న్యూస్):




ఎన్టీఆర్ జిల్లా కంచికచర్లలోని తహసీల్దార్ కార్యాలయంలో నిన్న(శుక్రవారం) భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. కార్యాలయ భవనంలోని స్టోర్ రూమ్‌లో ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. కార్యాలయం లోపలి నుంచి భారీగా పొగలు రావడం గమనించిన సిబ్బంది.. వెంటనే ఫైర్ స్టేషన్‌కు సమాచారం అందించారు.

**ఘటనా స్థలానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది:**

సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక అధికారులు ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ఫైర్ సిబ్బంది వేగంగా స్పందించడంతో పెద్ద ప్రమాదం తప్పిందని అధికారులు తెలిపారు.

**పలు రికార్డులు దగ్ధం:**

అగ్నిప్రమాదంలో స్టోర్ రూమ్‌లో భద్రపరిచిన పలు ప్రభుత్వ రికార్డులు కాలిపోయి నట్లు ప్రాథమిక సమాచారం.

**కారణాలపై దర్యాప్తు:**

ఈ అగ్నిప్రమాదం షార్ట్ సర్క్యూట్ కారణంగా జరిగిందా? లేక మరే ఇతర కారణాలు న్నాయా? అనే విషయాలపై అధికారులు విచారణ చేపట్టారు

**అధికారులు అప్రమత్తం:**

ఈ ఘటనపై రెవెన్యూ శాఖ, ఫైర్ శాఖ అధికారులు సమీక్ష చేపట్టారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అవసరమైన భద్రతా చర్యలు తీసుకుంటా మని పేర్కొన్నారు.

## మా జీవనోపాధికి రక్షణ కల్పించండి

**భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుని కలిసి విన్నవించిన....**

**జివియంసి ప్రజా ఆరోగ్య శాఖ మలేరియా విభాగంలో పనిచేస్తున్నా కార్మికులు**

విశాఖ జిల్లా (శుభోదయం న్యూస్):



జివియంసి ప్రజా ఆరోగ్య శాఖ మలేరియా విభాగంలో పనిచేస్తున్న కార్మికులకు ఆరు నెలలకు ఒకసారి జీవనోపాధి పోతుందని 437 కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని.. పని చేస్తున్న కార్మికులు భీమిలి నియోజకవర్గం సభ్యులు గంటా శ్రీనివాసరావుని మర్యాదపూర్వకంగా కలిసి విన్నవించుకున్నారు. వారు చేస్తున్న పనులు గురించి తెలియజేస్తూ డెంగ్యూ, మలేరియా మరియు విష జ్వరాలు వంటి వ్యాధులు ప్రజలకు సోకకుండా ప్రజా సంరక్షణ కోసం విధులు నిర్వహిస్తున్నామని కాంట్రాక్ట్ కార్మికులుగా కోనసాగుతున్నా కాని తమకు ప్రతి 6 నెలలకు ఒక్కసారి అనగా జులై నుండి డిసెంబర్ వరకు కోనగిస్తున్నారు. తరువాత తమ పరిస్థితి దీనంగా వుందని తెలిపారు. తాము విధులకు హాజరైనప్పటినుండి డెంగ్యూ మరియు మలేరియా కేసులు గణనీయంగా తగ్గుముఖం పట్టాయి. కాని జనవరి నుంచి తమని ఆపేస్తున్నారని జిఎంసి అధికారులు తెలియజేశారు 431 కుటుంబాలు ఎటు దారి తోచిన పరిస్థితుల్లో ఉన్నాం కానీ మన కూటమి ప్రభుత్వంలో మాకు జీవనోపాధి స్థిరంగా ఉండేటట్టు చేసి తమ 437 కుటుంబాలలో వెలుగు నింపుతారని కోరారు. ఈ విషయం పై గంటా శ్రీనివాసరావు స్పందించి జీవనోపాధి స్థిరంగా ఉండేటట్లు అధికారులతో మాట్లాడి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని తెలియజేశారు.

# మహాత్మా ఫాతిమా షేక్ జయంతి వేడుకలు

ఎర్రగొండపాలెం మండల, రిపోర్టర్ నారాయణ(శుభోదయం న్యూస్)



మార్కాపురం జిల్లా యర్రగొండపాలెం పట్టణం లోని ఉర్దూ ఉన్నత పాఠశాలలో ముస్లిం యూత్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ షేక్ ఇస్మాయిల్ ఆధ్వర్యంలో ఫాతిమా షేక్ జయంతి వేడుకలను ఘనంగా జరిగాయి పాఠశాలలో పనిచేస్తున్న మహిళ ఉపాధ్యాయిని లకు ఘనంగా శాలువాతో సత్కరించి చిన్నారులకు చాక్లెట్లు పంచడం జరిగింది. అనంతరం ఇస్మాయిల్. మాట్లాడుతూ ఆధునిక భారతదేశ మొదటి ముస్లిం మహిళా ఉపాధ్యాయురాలు మహాత్మ ఫాతిమా షేక్ అని అన్నారు , అనగారిన వర్గాల ప్రజల జీవితాలకు అక్షర దీపం అందించడానికి ముఖ్యంగా మహిళలు చదువుకోటానికి పెద్దపీట వేసిన మహిళ ఫాతిమా షేక్ అని కొనియాడారు. మహాత్మ జ్యోతిరావు పూలే దంపతులను ఆదర్శంగా తీసుకొని తాను కూడా చదువుకొని సమాజంలో ప్రతి ఒక్కరు చదువుకోవాలి అని తమ నివాసాన్ని మొదటి పాఠశాలగా ఏర్పాటు చేయటానికి త్యాగం చేసిన మహిళ అని అన్నారు. ఫాతిమా ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకొని సమాజంలో ప్రతి ఒక్కరు నడవాలని కోరారు. అలాగే ఫాతిమా షేక్ జయంతిని అధికారకంగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ప్రసాద్ విద్యా కమిటీ చైర్మన్ హుస్సేన్ ఫౌండేషన్ చైర్మన్ సయ్యద్ జబివుల్లా. ముస్లిం యూత్ సొసైటీ సభ్యులు షేర్ చోటు షేక్ సత్తార్ షేక్ బాషా షేక్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారుప

# ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణ పనులను చేపట్టండి

**దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీకి ఎమ్మెల్యే కాలవ విజ్ఞప్తి.**

రాయదుర్గం నియోజకవర్గం,
రిపోర్టర్ - బసవరాజు శాస్త్రి(శుభోదయం న్యూస్):

రాయదుర్గం పట్టణంలోనీ శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రహరి, ఇతర పనులను త్వరగా పూర్తి చేయించాలని దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీకి ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు. విజయవాడలో శుక్రవారం సాయంత్రం ఆయన ఆ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ హరి జవహర్ లాల్ ను కలిసి ఈ మేరకు వినతిపత్రం సమర్పించారు. రాష్ట్రంలోనే అత్యంత ప్రాచీనమైన ఆలయాలలో ఒకటైన ఈ గుడిని మన రాష్ట్ర ప్రజలే కాక ఇతర రాష్ట్రాల భక్తులు కూడా అత్యంత భక్తిశ్రద్ధలతో పూజిస్తారనీ వివరించారు. ఆలయ ప్రాకార నిర్మాణం కోసం గతంలో తిరుమల తిరుపతి దేవస్థానం రూ.2.65కోట్లు మంజూరు చేసిందన్నారు. ఈ మేరకు 2024 జూన్ లో కాంట్రాక్టరుతో ఒప్పందం కుదిరిందన్నారు. ఇప్పటి వరకు ఫౌండేషన్, రెండు వరుసల ప్రాకారం పనులతో కలిపి సుమారు 40% పూర్తి అయ్యాయని వివరించారు. అయితే "శ్రీ వాణి పథకం" కింద గతంలో చేపట్టిన పనులను సాంకేతిక కారణాలతో ప్రభుత్వం నిలిపివేసిందని తెలిపారు. అయితే ప్రభుత్వ ఉత్తర్వులు వెలువడక ముందే ఈ ఆలయ పనులు ప్రారంభమైనందున, సదరు ఉత్తర్వులు దీనికి వర్తించబోవన్నారు. వినియోగ ధృవీకరణ పత్రం, ఎం బుక్, అడ్వాన్స్ స్టాంప్ రసీదు ఇప్పటికే సంబంధిత అధికారులకు సమర్పించబడ్డాయని తెలియజేశారు. ఈ ఆలయానికి ఉన్న చారిత్రక ప్రాధాన్యత, ప్రజల భక్తి విశ్వాసాలను దృష్టిలో



ఉంచుకుని ప్రాకారం పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాల్సిన అవసరం వెంటనే పనులు కొనసాగించేలా చూడాలని విన్నవించారు.

# ఆయతు పల్లి. బీసీ కాలనీ. ఉడే గోళం రైతులను ఆదుకోండి

## ఫ్యాక్టరీ వల్ల వచ్చు దుమ్ము ధూళి వల్ల రైతుల పంటలు నష్టపోతున్నారు
## సిద్దేశ్వర స్టీల్ ఐరన్ పరిశ్రమ నుండి రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారు

రాయదుర్గం, నియోజకవర్గం రిపోర్టర్
బసవరాజు శాస్త్రి (శుభోదయం న్యూస్):

రాయదుర్గం పట్టణం సరిహద్దులో ఉన్నటువంటి. రాయంపల్లి ఫ్యాక్టరీ సిద్దేశ్వర స్టీల్ ఐరన్ పరిశ్రమ నుండి రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారు. ఉడేగోళము. ఆయతపల్లి. బీసీ కాలనీ రైతులను ఆదుకోవాలి.వీరు అనేకసార్లు ఫ్యాక్టరీ యాజమాన్యంతో చర్చల కోసం వెళ్లి తమ ఫ్యాక్టరీ వల్ల వచ్చు దుమ్ము ధూళి వల్ల నష్టపోతున్నాము మాకు ఏదైనా నష్టపరిహారం చెల్లించమని అడిగితే ఇష్టానుసారంగా మాట్లాడి వారిని ఆ ఫ్యాక్టరీ నుంచి దొబ్బి వేయడం వారితో ఆ సభ్యకరంగా మాట్లాడడం మీ దిక్కున వారికి చెప్పుకోండి అనే విధంగా ప్రవర్తిస్తున్నారు కావున ఫ్యాక్టరీ యజమాన్యం రైతులతో మాట్లాడి వాళ్ళ సమస్య పరిష్కరించాలని ఏపీ రైతు సంఘం సిపిఐ గా తెలియజేస్తున్నాము. నేడు రైతుల పరిస్థితి స్థితిగతులు చూడడానికి ఏపీ రైతు సంఘం సిపిఐ పార్టీ అక్కడికి వెళ్లి పరిశీలన చేయడం జరిగింది . అందులో భాగంగా అక్కడ పరిస్థితి చూస్తా ఉంటే చాలా బాధాకరం. విలువైన పంటలు పెట్టుకున్నారు.రైతులు ఎకరాకు 50 వేల నుండి 70000 వరకు పెట్టుబడి పెట్టి పంట వచ్చే సమయానికి పంటలన్నీ నాశనమై రైతులకు కన్నీరే మిగులుస్తోంది. అక్కడ పండించే రైతులు అరటి పంటలు మొక్కజొన్న.దానిమ్మ ఆకతోట. బొప్పాయి ఇతరత్రా పంటలు పండించి జీవనం సాగే పరిస్థితి అప్పులు చేసి పంటలు పెట్టిన పరిస్థితి మరి రాను రాను పంటలు దిగబడి రావడకపోవడము వచ్చిన పంటలు మార్కెట్ కి వెళితే రేటు పలకకపోవడము ఇవన్నీ కూడా పరిశ్రమ నుంచి కాలుష్యం వల్ల జరుగుతా ఉన్నాయి మరి ఈ వీధి పరిష్కారం చేయడానికి యాజమాన్యం మాత్రం ముందుకు రావడం లేదు కావున సిపిఐ పార్టీ రైతు సంఘంగా ఒకటే చెబుతా ఉన్నాము రైతులను దృష్టిలో పెట్టుకుని రైతులకు పంట నష్టపరిహారం కింద ఎగరాకు 50 వేల రూపాయలు ఇవ్వాలని చెప్పి ఏపీ రైతు సంఘం సిపిఐ గా డిమాండ్ చేస్తున్నాం. లేని సమయంలో స్థానిక రైతులను ఇతర రైతు సంఘాలను కౌలు రైతు సంఘాలను. వ్యవసాయ కార్మిక



సంఘాలను కలుపుకొని సమస్య పరిష్కారం కొరకు పెద్ద ఎత్తున పోరాటం చేస్తానని చెప్పి తెలియజేస్తున్నాము ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రాయదుర్గం నియోజకవర్గ కార్యదర్శి ఎం నాగార్జున ఏపీ రైతు సంఘం తాలూకా కార్యదర్శి తిప్పేస్వామి వ్యవసాయ కార్మిక సంఘం తేజ . ఎమ్మార్పీఎస్ స్వామి రైతులకు మద్దతు తెలిపారు రైతులు వై మోహన్ గురు సిద్ధ స్వామి. రాజు. ఊలెప్ప.శివన్న సుధీర్.మంజు సీనా జయన్న తిప్పేస్వామి.లింగన్న తదితరులు పాల్గొన్నారు

# జాతీయ ఆహార భద్రత మరియు పోషణ పథకం

దోర్నాల మండల, రిపోర్టర్ ఆవులయ్య
(శుభోదయం న్యూస్):

మార్కాపురం జిల్లా దోర్నాల మండలంఈ నిన్న అనగా తేది :09.01.2026 న దోర్నాల మండలం లోని మర్రిపాలెం గ్రామం లో వ్యవసాయ శాఖ వారు జాతీయ ఆహార భద్రత మరియు పోషణ మిషన్ (ఎన్ ఎఫ్ ఎస్ ఎన్ ఎం) పథకం కింద మినుము సాగు చేసిన రైతులకు క్లస్టర్ డిమాన్‌స్ట్రేషన్ కింద 25 ఎకరాలలో రైతులను గుర్తించి 50 పర్సెంట్, రాయితి పై మైక్రోన్యూట్రింట్ ఫార్ములా నెంబర్:4, కార్బన్డైజమ్, మాన్కోజబ్, 63 పర్సెంట్ డబ్ల్యు పి, క్లోరో ఫై రి ఫోస్ 20 పర్సెంట్ ఈ సీ, క్లోరంత్రానిలిప్రోలే 18.5 పర్సెంట్ ఈ మామేక్టిన్ బెంజాట్ ఫైవ్ 5 పర్సెంట్ ఎస్ జి, నానో



యూరియా ఇన్పుట్స్ ను రైతులకు మండల వ్యవసాయ అధికారి డి జవహర్ లాల్ నాయక్ పంపిణి చేయడం జరిగింది. ఈ సూక్ష్మ పోసాకాలు లోపనికి ఫార్ములా నెంబర్ 4 ని పిచికారీ చేయాలనీ,అలాగే పురుగు ఆశించినప్పుడు, క్లోరో ఫై రి ఫోస్, ఈ మామేక్టిన్ బెంజియాట్,



క్లోర్ణంత్రానిలిప్రోలే పురుగు మందులు పిచికారీ చేయాలని తెగులు ఆశించి నప్పుడు పంట పై కార్బన్డైజమ్, మాన్కోజబ్, మందును పిచికారీ చేయాలనీ రైతులకు అవగాహనా కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమం లో గ్రామ వ్యవసాయ సహాయకులు వి పరిపూర్ణ, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనం నడిపితే కఠిన చర్యలు తప్పవు:డిఎస్పి చెంచు బాబు

**రెండు లారీలు,ఒక ఆటోను, సీజ్ చేసి కేసు నమోదు చేసిన పోలీసులులి**

తిరుపతి జిల్లా, స్టేట్ బ్యూరో కృష్ణమోహన్
(శుభోదయం న్యూస్):

మద్యం సేవించి రోడ్లపై వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని నాయుడుపేట సబ్ డివిజనల్ కార్యాలయంలో శుక్రవారం నాడు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డి యస్పి చెంచుబాబు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలను నడుపుతున్నట్లయితే అటువంటి వాహనాలను సీజ్ చేసి కేసులు నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. అంతేకాకుండా నాయుడుపేట సబ్ డివిజన్ పరిధిలోని వాకాడు, వెంకటగిరి, డక్కిలి మండలాల రహదారులపై డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమంలో మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న రెండు లారీలను, ఒక ఆటోను సీజ్ చేసి డ్రైవర్లను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. ఎవరైనా మద్యం సేవించి రోడ్లపై వాహనాలు నడిపినట్లయితే అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అంతే కాకుండా వెనువెంటనే వారి యొక్క డ్రైవింగ్ లైసెన్సులను కఠినంగా రద్దు చేయడం జరుగుతుందని హెచ్చరించారు



ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు నాయుడుపేట రూరల్ సీఐ సంగమేశ్వర రావు, దొరవారి సత్రం మరియు ఒజిలీ ఎస్ఐలు అజయ్ కుమార్, శ్రీకాంత్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల

రాయదుర్గం, నియోజకవర్గం రిపోర్టర్ - బసవరాజు శాస్త్రి
(శుభోదయం న్యూస్):



జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా మోటార్ వాహనాల తనిఖీ అధికారి అయిన వై విశ్వనాథ రెడ్డి రాయదుర్గం రాయల్ డిగ్రీ కళాశాల నందు విద్యార్థులకు అవగాహనా సదస్సు నిర్వహించడం జరిగింది. అందులో కాలేజీ కరెస్పాండంట్ బండి విక్రమ్ , ప్రెసిడెంట్ బండి కృష్ణమూర్తి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వీఎ× మాట్లాడుతూ ముఖ్యంగా యువత రహదారి పై తీసుకోవలసిన జాగ్రత్తలు, పాటించవలసిన నియమాలు , జరిగే ప్రమాదాల వివరాలు, ప్రమాదాలు జరుగుతున్న విధానాల గురించి కూలంకషంగా వివరించారు. నియమాలు పాటించకపోతే పడే జైలు శిక్షల గురించి కక్షున్నంగా తెలియజేసారు. డ్రైవింగ్ లో సెల్ ఫోను వాడకం, యువత అతివేగం కారణంగా ప్రమాదాలు జరుగుతున్నాయని, అదేవిధంగా డ్రైవింగ్ లైసెన్సు యొక్క ప్రాముఖ్యతను లైసెన్సులు తీసుకోవలసిన విధానాలను కూలంకషంగా తెలియజేసారు. అదేవిధంగా సమావేశంలో పాల్గొన్న ఇతర పెద్దలు తమ అనుభవాలను, వాహనాలు నడిపేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు తెలియజేసారు.

## 2026 అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ క్యాలెండర్ ను ఆవిష్కరించిన సోమిరెడ్డి

నెల్లూరు జిల్లా, స్టేట్ బ్యూరో కృష్ణమోహన్(శుభోదయం న్యూస్):



నెల్లూరు జిల్లా నెల్లూరు నగరంలోని వేదయపాలెం లో గల సర్వేపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం నాడు పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆంధ్ర ప్రదేశ్ ఆధ్వర్యంలో, ఆంధ్రప్రదేశ్ స్టేట్ పారా అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ 2026 నూతన సంవత్సర క్యాలెండర్ను సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్యారా అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ 2026 నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించడం చాలా సంతోషంగా ఉందన్నారు. అంతేకాకుండా కూటమి ప్రభుత్వం ఏర్పాటు జరిగాక ఇప్పటివరకు ఎన్నెన్నో మంచి మంచి కార్యక్రమాలు చేపట్టి, ప్రజలకు ప్రభుత్వం అండగా ఉంది అనే భరోసాణి కల్పిస్తూ ముందుకు సాగుతుందన్నారు. వైయస్ జగన్ ప్రభుత్వ హయాంలో, ఎన్నో అవినీతి, అక్రమాలకు పాల్పడిందని ఆరోపించారు. ఈ కార్యక్రమం లో సర్వేపల్లి నియోజకవర్గంలోని టిడిపి మండలాల అధ్యక్షులు, మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## రైతులకు అన్నివిధాల అండగా ఉంటాం

**- ఎంఎల్ఏ**

బిట్రగుంట(శుభోదయం న్యూస్):



తెలుగుదేశం పార్టీ అంటేనే రైతు ప్రభుత్వమని రైతులకు ఎలాంటి కష్టం వచ్చినా అండగా ఉండి ఆదుకుంటామని కావలి శాసనసభ్యుడు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి శుక్రవారం రైతులకు హామీ ఇచ్చాడు: కప్పరాళ్ళ తిప్ప సమీపంలోని వ్యవసాయ పొలాలలో వరద నీటిని సముద్రానికి చేరవేసే ఎల్లవ కాలువ గుర్రపు డెక్కతో నిండిపోయి ఉండడాన్ని ఆయన పరిశీలించాడు. గౌరవరం వద్ద నుండి ముంగమూరు పొర్లు కట్ట మీదుగా వచ్చే ఎల్లవ నీళ్ళు ఈ కాలువ గుండా మూర్తిరాజుసంఘం వద్ద ఉన్న దొంగతూము ద్వారా సముద్రానికి చేరవలసి ఉండగా దొంగతూము పూర్తిగా మరమ్మత్తులకు లోనై, నీళ్లు పోయే మార్గం లేక వందల ఎకరాలు నీట మునిగిపోయే పరిస్థితిని రైతులు ఆయనకు వివరించారు. రైతులెవరు అధైర్య పడవద్దని ఉన్నతాధికారులతో మాట్లాడి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చాడు పై కార్యక్రమంలో ఆయన వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు అధికారులు తదితరులు ఉన్నారు

## ద్విచక్ర వాహనదారులకు హెల్మెంట్ శ్రీరామరక్ష మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ నీలం రాజాబాబు

గుంతకల్లు ప్రతినిధి,
పల్లె రామాంజనేయులు(శుభోదయం న్యూస్):



ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెంట్ ధరించాలని అది శ్రీరామరక్షగా ఉంటుందని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ నీలం రాజాబాబు అన్నారు జాతీయ భద్రత వారోత్సవాల సందర్భంగా కార్యాలయం వద్ద వాహనదారుల ఉద్దేశించి ప్రసంగించారు ముఖ్యంగా వాహనాలు నడిపేటప్పుడు వేగంని బాగా తగ్గించి నడపాలని దీంతో ప్రమాదాలు జరిగే అవకాశాలు చాలా తగ్గుతాయి అన్నారు ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి అన్నారు కారు జీపు ఇతర వాహనాలను నడిపేవారు తప్పనిసరిగా బెల్టును ధరించాలని సూచించారు దీంతో ప్రమాదాలు బాధపడే అవకాశాలు చాలా తగ్గుతాయి అన్నారు ప్రమాదాల బారిన పడినప్పుడు తలకు దెబ్బ తగలకుండా హెల్మెట్ రక్షణగా ఉంటుందన్నారు

# మురిడే గ్రామంలో యస్.సి.యస్.టి చట్టం పై అవగాహన సదస్సు

రాయదుర్గం, నియోజకవర్గం రిపోర్టర్ - బసవరాజు శాస్త్రి (శుభోదయం న్యూస్):

మన హక్కులకై పోరడు సాధించు ఉద్యమ సంస్థ ఇండియన్ యాక్ట్స్ అవార్నేస్ వాలంటరీ ఆర్గనైజేషన్ రాయలసీమ రీజినల్ చైర్మన్ బోమ్మిసేట్టి వేంకట రమణ ఆద్వర్యంలో" నిర్వహించిన కార్యక్రమంలో" ముఖ్య అతిధిగా అయ్యంకి సురేష్ బాబు మాట్లాడుతూ, షెడ్యూల్డ్ కులాల ప్రాంతంలోని అణగారిన వర్గలకు షెడ్యూల్డ్ కులాలు షెడ్యూల్డ్ తెగల ఆకృతుల నిరోధక చట్టం 1989 సెక్షన్ 3 ప్రకారము అకృత్యాలు అనగా అనారోగ్యకరమైన పదార్థాలను ఉద్దేశపూర్వకంగా త్రాగించుట,నివాస గృహాలు లేక ప్రాంగణాలలో మల మూత్రలను,మురుగునీటిని,మృత కళేబరములను పారవేయడం, మెడలో చెప్పుల దండ వేయడం,నగ్నంగా అర్ధ నగ్నంగా ఊరేగించడం, వస్త్ర హరణం, గుండు చేయడం,మీసాలను తొలగించడం ముఖానికి రంగులు పూయడం,వ్యవసాయ భూములు, నివేసిన స్థలాల నుండి వెళ్ళగొట్టడం అక్రమంగా ఫంటను ధ్వంసం చెయ్యడం ఫలసాయాన్ని అక్రమముగా తీసుకు పోవడం,నీటి హక్కులకు భంగం కలిగించడం, చంపుతానని, గాయపరుస్తానని,నష్టపరుస్తానని భయపెట్టడం, భూములకు సంభందించిన దోంగ రికార్డ్స్ సృష్టించడం, భిక్షాటన,విట్టి చాకిరి చేయించడం, మానవ శరీరాలు జంతు కళేబరాలు పూడ్చి పెట్టాలని,తోలు వలవాలని పనులు చేయియలని బలవంతం చేయడం,బలవంతంగా పాకీ పని చేయించడం, దేవ దాసిగా అంకితం అవ్వాలని ప్రోత్సహించడం, ఒక నిర్దిష్ట



అభ్యర్థికి ఓటు వేయాల్సిందిగా లేక ఓటు వేయవద్దని బలవంతం చేయడం,నామినేషన్ వేయవద్దని లేక నామినేషన్ వెయ్యాలని,బక వ్యక్తిని ప్రతిపాదించ వద్దని బలవంతము చేయుట, రాజ్యంగం బద్దంగా ఎన్నికైన వారి విదులకు ఆటంకం కలిగించడం, సాంఘిక బహిష్కరణ, ఉద్దేశ పూర్వకంగా అధికారులతో బెదిరించడం, తప్పుటి దావాలు వేయడం, ప్రజలందరు ముందూ దూషించడం, భక్తితో ఆరాధించు వస్తువును ద్వంసం చేయడం, షెడ్యూల్డ్ జాతులకు చెందిన మహిళని తెలిసి కూడా శారీరకపరమైన శృంగారపరమైన తాకడం అసభ్యంగా మాట్లాడడం, వంటి చర్యలు అన్నీ షెడ్యూల్డ్ కులాలు షెడ్యూల్డ్ తెగల ఆకృతుల నిరోధక చట్టం 1989 నియమాలు వర్తిస్తాయని, షెడ్యూల్డ్ కులాలు షెడ్యూల్డ్ తెగల ఆకృతుల నిరోధక నిబంధనలు 1995 ప్రకారం బాధితులకు ప్రభుత్వం నుండి నష్టపరిహారం వస్తుందని అన్నారు,ఈ కార్యక్రమంలో మురిడి గ్రామం నివాసులు బసవ కుమార్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు ఒక వరం

: ఎమ్మెల్యే కురగొండ్ల

**వైసీపీ హయాంలో పేదలకు సరైన వైద్యం అందలేదు : ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ**

తిరుపతి జిల్లా, స్టేట్ బ్యూరో కృష్ణమోహన్ (శుభోదయం న్యూస్):

తిరుపతి జిల్లా వెంకటగిరి పట్టణంలోని వెంకటగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ కార్యాలయంలో శుక్రవారం నాడు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద లబ్దారులకు చెక్కులను పంపిణీ చేశారు. వెంకటగిరి నియోజకవర్గానికి చెందిన 63 మంది నిరుపేదలకు వైద్య ఖర్చుల కింద 45 లక్షల 92 వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఆయన లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ ఆసుపత్రిలో చికిత్స చేయించుకోలేని నిరుపేదలకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఆయన అన్నారు. వెంకటగిరి నియోజకవర్గంలోని 63 మంది నిరుపేద కుటుంబాలకు వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 45 లక్షల 92,000 సహాయ నిధిని





నేడు అందజేయడం జరిగిందన్నారు. గత వైసిపి ప్రభుత్వం హయాంలో పేదలకు సరైన వైద్య సేవలు అందలేదని దీంతో పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారని ఆయన విమర్శించారు. ప్రస్తుతం కోటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పేదల ఆరోగ్యానికి అత్యున్నత ప్రాధాన్యతనిస్తూ కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని కూడా అందుబాటులోకి తీసుకు వచ్చిందని తెలిపారు. నిరుపేదలు ధైర్యంగా కార్పొరేట్ ఆసుపత్రులకు వెళ్లి చికిత్స చేయించుకుంటున్నారంటే దానికి కారణం ముఖ్యమంత్రి సహాయనిధి కల్పిస్తున్న ఆర్థిక భరోసానని ఆయన పేర్కొన్నారు. ఈ సహాయనిధి పేదల జీవితాల్లో కొండంత ధైర్యాన్ని నింపుతుందని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో వెంకటగిరి పట్టణ మరియు రూరల్ అధ్యక్షులు, అదేవిధంగా డక్కిలి మండల అధ్యక్షులు, ఆయా మండలాల టిడిపి నాయకులు,జనసేన పార్టీ నాయకులు, బిజెపి నాయకులు, పార్టీ కార్యకర్తలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## చింతాయపాలెం ఉన్నత పాఠశాలలో సంక్రాంతి వేడుకలు

బాపట్ల జిల్లా(శుభోదయం న్యూస్):



కర్లపాలెం మండలం చింతయపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఎస్ వేణుమాధవ్ మాట్లాడుతూ పండించిన పంటలు ఇళ్లకు వచ్చి సంతోషంగా జరుపుకునే పండుగ సంక్రాంతి అన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులకు ముగ్గులు పోటీలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## 12 న,నేలపట్టు కు ముఖ్య మంత్రి చంద్రబాబు రాక భారీ పోలీసు బందోబస్తు నడుమ ఫ్లెమింగో ఫెస్టివల్

తిరుపతి జిల్లా, స్టేట్ బ్యూరో కృష్ణమోహన్ (శుభోదయం న్యూస్):

ఆంధ్రప్రదేశ్ లో,ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే సూళ్లూరుపేట ఫ్లెమింగో ఫెస్టివల్ కార్యక్రమం ఈనెల 10, 11, 12వ, తేదీల్లో ఘనంగా నిర్వహిస్తున్నట్లు స్థానిక సూళ్లూరుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ శుక్రవారం నాడు విలేకరుల సమావేశంలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 10, 11, 12 వ తేదీల్లో నిర్వహించే నేలపట్టు ఫ్లెమింగో ఫెస్టివల్ కు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముఖ్యఅతిథిగా పాల్గొంటున్నారని అన్నారు. దీనికిగాను జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు ఆధ్వర్యంలో సూళ్లూరుపేట, నేలపట్టు, అట్ట కాని తిప్ప, తదితర ప్రాంతాల్లో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు ఆమె వెల్లడించారు అంతేకాకుండా జిల్లా యస్పి సుబ్బారాయుడు ఆధ్వర్యంలో హెలిపాడ్ ప్రాంతాలను పరిశీలిస్తున్నట్లు వివరించారు. స్వల్ప మార్పులతో ఫ్లెమింగో ఫెస్టివల్లు, మూడు రోజులు







నిర్వహిస్తున్నట్లు, దీనికి రాష్ట్రంలోని పక్షుల ప్రేమికులు అందరూ నేలపట్టు, అట్టగాని తిప్ప, బీవీ పాలెం సందర్శించి ఆహ్లాదకరంగా గడపాలని ఆమె కోరారు.

## బోగోలు మండలంలో సాధారణ సర్వసభ్య సమావేశం

బిట్రగుంట(శుభోదయం న్యూస్):

బోగోలు మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో మండల పరిషత్ అధ్యక్షురాలు మేకల సుజాత అధ్యక్షతన శుక్రవారం సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగింది. యం.పి.డి ఓసుబ్రమణ్యం అనుమతితో సమావేశంలో మండల స్థాయి అధికారులు తమశాఖా తాజా అభివృద్ధి నివేదికలు చదివి వినిపించారు. సమావేశంలో విశ్వనాథరావుపేట ఎంపీటీసీ సుందర రాజు మాట్లాడుతూ గ్రామాలలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు సభలు సమావేశాలకు సైతం ప్రజా ప్రతినిధులకు సమాచారం ఇవ్వడం లేదని గ్రామపంచాయతీలలో చెత్తను తరలించేందుకు ప్రభుత్వం మంజూరు చేసిన ట్రాక్టర్లను తెలుగుదేశం నాయకులు తమ సొంత అవసరాలకు వాడుకుంటున్నారని విమర్శించాడు. జడ్పిటిసి కీర్తన మాట్లాడుతూ సర్వసభ్య సమావేశానికి అధికారులు హాజరు కావడం లేదని



ప్రజా సమస్యలు ఎవరితో చర్చించాలని ప్రశ్నించారు? ఎస్ జి వి కంద్రిక సర్పంచ్ మాచర్ల మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన తరువాత గృహ నిర్మాణాలకు సంబంధించి ఒక్క బిల్లు చెల్లించి ఉంటే చూపాలని గృహ నిర్మాణ శాఖఎ.ఇ నినిలదీశాడు. కార్యక్రమంలో పలువురు ఎంపీటీసీ సభ్యులు సర్పంచులు తదితరులు పాల్గొన్నారుద

## సీవీ ఏపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పట్టణ సన్న, చిన్నకారు వ్యాపారస్తుల సమావేశంలో పాల్గొన్న శాసనసభ్యులు రోషన్ కుమార్

ఏలూరు జిల్లా, ప్రతినిధి- ప్రసాద్(శుభోదయం న్యూస్):



ఏలూరు జిల్లా చింతలపూడి పట్టణ సన్న చిన్న కారు వ్యాపారస్తు సమావేశంలో నగర పంచాయతీ కమిషనర్ మాట్లాడుతూ చింతలపూడి నగర పంచాయతీలో ఉన్న ప్రధాన సమస్య ట్రాఫిక్,ఈ ట్రాఫిక్ ని నియంత్రించడానికి మీ అందరి సహకారం కావాలని తెలియజేశారు ముఖ్యంగా నగర పంచాయతీలో మూడు జోన్లు ఉంటాయని అవి గ్రీన్, ఆరెంజ్ మరియు రెడ్ జోన్ లు ఉంటాయని తెలియజేశారు ఆరెంజ్ జోన్ అంటే కొంత సమయం వరకు మాత్రమే వ్యాపారం చేసుకోవచ్చని గ్రీన్ జోన్ అంటే రోజంతా కూడా వ్యాపారం చేసుకోవచ్చని మరియు రెడ్ జోన్ లో అసలు వ్యాపార సముదాయం ఉండకూడదని, పాత బస్టాండ్ నుంచి కొత్త బస్టాండ్ వరకు రెడ్ జోన్ లా ఉందని తెలియజేశారు,కాబట్టి అందరూ కూడా చింతలపూడి పట్టణంలో బైపాస్ దాటిన తర్వాత ఉన్న ఖాళీ స్థలాలలో మీకు ఏర్పాటు చేసిన చోట అన్ని వ్యాపారాలు చేసుకోవచ్చని తెలియజేశారు రోడ్ల పైన చిన్న చిన్న షాపులు బడ్డీ కోట్లు కూరగాయల షాప్ లు ఉండటం వల్ల రోడ్ల పైన రద్దీ పెరిగి ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడే ప్రమాదాలకు కారణమవుతున్న దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నామని తెలియజేశారు ఈ సమావేశానికి విచ్చేసిన చిరు వ్యాపారులందరూ సముకత వ్యక్తం చేశారు,

## సంక్రాంతి అంటేనే సిరుల పండుగ. శ్రీ విద్యపాఠశాల డైరెక్టర్ చలసాని రత్నాకర్.

ఏలూరు జిల్లా, ప్రతినిధి -ప్రసాద్(శుభోదయం న్యూస్):



ఏలూరు జిల్లా అంగరంగ వైభవంగా లింగపాలెం మండలం ధర్మాజీగూడెంలో శ్రీ విద్య ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో సంక్రాంతి సంబరాలు. సాంప్రదాయ వస్త్రధారణతో అదరకొట్టిన విద్యార్థులు. విద్యార్థులు పట్టు పరికిణీలు కట్టి, పంచా చొక్కా కట్టి సాంప్రదాయ వస్త్రధారణతో ప్రదర్శన చేశారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు, భోగిమంట, పాలు పొంగల్లు, పల్లెటూరు సెట్ వేసి కనుల విందు చేసేలా పల్లెటూరు అందాలను వర్ణించారు. శ్రీవిద్య పాఠశాల డైరెక్టర్ చలసాని రత్నాకర్, ప్రిన్సిపాల్ సాయి సునంద ఆధ్వర్యంలో విద్యార్థుల తల్లిదండ్రులకు ముగ్గులు పోటీ, మ్యూజికల్ చైర్ పోటీలు నిర్వహించి విజేతలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ధర్మాజీగూడెం పంచాయతీ కార్యదర్శి స్వరాజ్య లక్ష్మి, వనిత డైమండ్ క్లబ్ అధ్యక్షురాలు రత్నమాల బహుమతులు అందజేశారు. సాంప్రదాయ పద్ధతిలో కోడి పందాలు, గాలి పతంగులు, బొమ్మల కొలువు ఏర్పాటు చేసి ఆనందంగా సంక్రాంతి సంబరాలు జరుపుకున్నారు.

## పేకాట స్థావరంపై పోలీసులు మెరుపు దాడి 7160 రూపాయలు నగదు స్వాధీనం

ఏలూరు జిల్లా, ప్రతినిధి- ప్రసాద్ (శుభోదయం న్యూస్):



ఏలూరు జిల్లా చింతలపూడి ఎస్ఐ, సతీష్ కుమార్ కి రాబడిన సమాచారం పై మరియు వారి సిబ్బందితో కలిసి యర్రంపల్లె ఫారెస్ట్ ల్యాండ్ లో పేకాట ఆడుతున్న పేకాట శిబిరం పై మెరుపు దాడి చేసి 09 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి రూ. 7,160 రూ.లు స్వాధీనం జంగారెడ్డి గూడెం ఏ ఎస్ పి సుస్మిత ఆర్ ఐపీఎస్ యొక్క ఆదేశాలపై చింతలపూడి మండలం లో అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కు పాదం మోపుతూ పోలీసులు దాడులు నిర్వహించారు. చింతలపూడి సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో చింతల పూడి ఎస్ఐ సతీష్ కుమార్ మరియు వారి సిబ్బందితో కలిసి యర్రంపల్లె ఫారెస్ట్ ల్యాండ్ లో పేకాట శిబిరం పై దాడులు నిర్వహించి 09 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 7,160 రూపాయల లు స్వాధీనం చేసుకొని వారిపై కేసులు నమోదు చేసిన చింతల పూడి ఎస్ఐ సతీష్ కుమార్ చింతలపూడి ఎస్ఐ సతీష్ కుమార్ గారు మాట్లాడుతూ చింతలపూడి మండల ప్రజలకు కీలక హెచ్చరికలు మరియు సూచనలు చేశారు. చింతలపూడి మండల పరిధిలో ఎవరైనా పేకాట, కోడి పందాలు లేదా ఇతర అసాంఘిక కార్యకలాపాలను నిర్వహిస్తే, వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మారుమూల ప్రాంతాల్లో జరిగే అక్రమ కార్యకలాపాల నిర్మూలన కొరకు, ఇకపై డ్రోన్ కెమెరాల ద్వారా పర్యవేక్షణ చేస్తూ నిఘా పెంచుతామని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాల నిర్మూలనలో పోలీసులకు ప్రజలు తప్పక సహకరించాలని కోరారు. ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే, ఆ సమాచారాన్ని వెంటనే డయల్ 112 కు గానీ, నేరుగా చింతలపూడి ఎస్ఐ గారి యొక్క ఫోన్ 9440796675 గానీ అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి యొక్క వివరాలు గోప్యంగా ఉంచబడతాయని హామీ ఇచ్చారు. అసాంఘిక కార్యకలాపాలు సమాజ శాంతికి భంగం కలిగిస్తాయని, వాటి నిర్మూలనకు పోలీసు శాఖ నిరంతరం కృషి చేస్తుందని ఈ సందర్భంగా చింతలపూడి ఎస్ఐ తెలియ చేసినారు.

## మండల సమైక్య మీటింగ్......

ఏలూరు జిల్లా, జంగారెడ్డిగూడెం మండలం, నూజివీడు కిషోర్ బాబు (శుభోదయం న్యూస్):




జంగారెడ్డిగూడెం మండలం లో ఎంపీడీవో ఆఫీసు నందు గౌరవ ఏలూరు జిల్లా డిపిఎం శ్రీ వెంకటేశ్వర సార్ ఆదేశాల మేరకు మండల సమైక్య ఎమర్జెన్సీ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగినది జంగారెడ్డిగూడెం మండలం మండల సమైక్య ఏపిఎం బి రామారావు,ప్రకృతి వ్యవసాయం గురించి మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ప్రతి గ్రామ సంఘంలో సిఏ ఆధ్వర్యంలో ప్రతి ఒక్క రైతు వ్యవసాయం చేయాలని అలాగే ప్రకృతి వ్యవసాయంలో ముందుండాలని మా వెలుగు డిపార్ట్మెంట్ నుంచి అన్ని రకాల సహకారం ఇస్తామని సార్ వివరించడం జరిగింది జంగారెడ్డిగూడెం మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్, మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ప్రకృతి వ్యవసాయం గురించి చెప్పి రైతులను మార్చాలని ఆదేశాలు చేయడం జరిగింది మండల ఉద్యానాధికారి ధీరజ్, మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం చేయాలని వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో డివిజనల్ పి హుస్సేన్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ విధివిధానాలు మరియు ప్రగతి వివరించడం జరిగింది జంగారెడ్డిగూడెం మండలం ఇంచార్జ్ మరియు డి కళ్యాణ్, మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం యొక్క ఆవశ్యకత మరియు విధి విధానాలు ప్రతి ఒక్క రైతుకు వివరించడం జరిగింది . అలాగే కొత్త గ్రామాల్లో భాగంగా రైతులు డోర్ టు డోర్ సర్వే గురించి కేఏపీ గురించి అలాగే ఊర్వి యాప్ గురించి వివరించడం జరిగింది

# బోగోలు మండలంలో సాధారణ సర్వసభ్య సమావేశం

బిట్రగుంట(శుభోదయం న్యూస్):

బోగోలు మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో మండల పరిషత్ అధ్యక్షురాలు మేకల సుజాత అధ్యక్షతన శుక్రవారం సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగింది. యం.పి.డి ఓసుబ్రమణ్యం అనుమతితో సమావేశంలో మండల స్థాయి అధికారులు తమశాఖ తాజా అభివృద్ధి నివేదికలు చదివి వినిపించారు. సమావేశంలో విశ్వనాథరావుపేట ఎంపీటీసీ సుందర రాజు మాట్లాడుతూ గ్రామాలలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు సభలు సమావేశాలకు సైతం ప్రజా ప్రతినిధులకు సమాచారం ఇవ్వడం లేదని గ్రామపంచాయతీలలో చెత్తను తరలించేందుకు ప్రభుత్వం మంజూరు చేసిన ట్రాక్టర్లను తెలుగుదేశం నాయకులు తమ సొంత అవసరాలకు వాడుకుంటున్నారని విమర్శించాడు.





జడ్పిటిసి కీర్తన మాట్లాడుతూ సర్వసభ్య సమావేశానికి అధికారులు హాజరు కావడం లేదని ప్రజా సమస్యలు ఎవరితో చర్చించాలని ప్రశ్నించారు? ఎస్ జి వి కండ్రిక సర్పంచ్ మాచర్ల మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన తరువాత గృహ నిర్మాణాలకు సంబంధించి ఒక్క బిల్లు చెల్లించి ఉంటే చూపాలని గృహ నిర్మాణ శాఖఎ.ఇ నినిలదీశాడు. కార్యక్రమంలో పలువురు ఎంపీటీసీ సభ్యులు సర్పంచులు తదితరులు పాల్గొన్నారు

# పల్లెలను నిర్లక్ష్యం చేసిన వైసీపీ ప్రభుత్వం

**- ఎంపీ పుట్టా మహేష్ కుమార్**

ఏలూరు జిల్లా, ప్రతినిధి -ప్రసాద్ (శుభోదయం న్యూస్):

ఏలూరు జిల్లా చింతలపూడి నియోజకవర్గం వేములపల్లి గ్రామంలో "మన పల్లెకు మన ఎంపీ" కార్యక్రమం గ్రామస్థులతో ఎంపీ ముఖాముఖి సమస్యలు అడిగి తెలుసుకున్న ఎంపీ. పరిష్కారానికి అక్కడికక్కడే అధికారులకు ఆదేశాలు. పల్లెల ప్రగతికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్న ఎంపీ.ఏలూరు, గ్రామాలలోని ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకునేందుకే "మన పల్లెకు మన ఎంపీ" కార్యక్రమం చేపట్టినట్లు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వెల్లడించారు. చింతలపూడి నియోజకవర్గం లింగపాలెం మండలం వేములపల్లి గ్రామంలో గురువారం సాయంత్రం మండల అధ్యక్షులు గరిమళ్ళ చలపతిరావు, గ్రామ సర్పంచ్ దివ్యదీప్తి ఆధ్వర్యంలో"మన పల్లెకు మన ఎంపీ" కార్యక్రమంలో ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్ తో కలిసి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ .. పల్లెలు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందన్నారు. గ్రామస్థులు తన దృష్టికి



తీసుకువచ్చిన సమస్యలను పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజలు తమను ఆశీర్వదించి కూటమి ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలని కోరారు. ఒకే ప్రభుత్వం 20 నుంచి 30 ఏళ్లు అధికారంలో ఉంటే రాష్ట్రం అభివృద్ధి చెంది పల్లెలు, పట్టణాలు అన్నీ బాగుపడతాయన్నారు. ఇందుకు గుజరాత్ రాష్ట్రమే ఉదాహరణ అన్న ఎంపీ, గత ప్రభుత్వం వలె కాకుండా అభివృద్ధి, సంక్షేమం రెండింటినీ సమానంగా ముందుకు తీసుకు వెళుతున్న కూటమి ప్రభుత్వాన్ని 30 ఏళ్ళు గెలిపిస్తే రాష్ట్రం దేశంలోనే నెంబర్ వన్ గా నిలుస్తుందని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే రోషన్ కుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో చెప్పిన హామీలన్నీ అమలు చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, యువనేత విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ వచ్చే తరాల భవిష్యత్తు కోసమే రాష్ట్ర అభివృద్ధి కోసం కష్టపడుతున్నారని పేర్కొన్నారు. వేములపల్లి గ్రామంలో "మన పల్లెకు మన ఎంపీ" కార్యక్రమం సందర్భంగా శ్మశాన వాటిక, మంచినీటి సమస్యలను గ్రామస్థులు ఎంపీ దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఎంపీ శ్మశాన వాటికకు గ్రామంలో స్థలం చూపితే నిధులు విడుదల చేస్తానని హామీ ఇచ్చారు. మంచినీటి ట్యాంకు నిర్మాణానికి కూడా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. కొంతమంది రైతులు పట్టాదారు పాసుపుస్తకాలు గురించి, పొలాలకు వెళ్ళే రోడ్లు, భూముల రీసర్వే ఇబ్బందుల గురించి, పెన్షన్ల గురించి ప్రస్తావించారు. వీటిపై స్పందించిన ఎంపీ అక్కడికక్కడే ఎమ్మెల్యే రోషన్ కుమార్ తో చర్చించి అధికారులకు ఆదేశాలు ఇవ్వటంతో గ్రామ ప్రజలు చప్పట్లతో హర్షం వ్యక్తం చేశారు.

# కేంద్ర పథకాలపై ప్రజల్లో అవగాహన కలిగించాలి

**బ్యాంకర్లకు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ సూచన.**

ఏలూరు జిల్లా, ప్రతినిధి -ప్రసాద్ (శుభోదయం న్యూస్):



ఏలూరు, ఇతర జిల్లాలతో పోల్చితే ఏలూరు జిల్లాలో వ్యవసాయ రుణాలపై వడ్డీ రేటు ఎక్కువగా ఉందని, పంటల బీమా ప్రీమియం కూడా ఎక్కువగా ఉందని, తగ్గించాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ బ్యాంకర్లకు సూచించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ లోని గౌతమి సమావేశ మందిరంలో జరిగిన బ్యాంకర్ల ( ఎల్ డి ఎం ) సమీక్షా సమావేశంలో ఎంపీ పాల్గొన్నారు. వ్యవసాయ రుణాలు, ఎమ్ఎస్ఎమ్ఈ, పీఎం స్వానిధి లాంటి రుణాల అమలు తీరుపై బ్యాంకర్లను అడిగి తీసుకున్నారు. ప్రాథమిక రంగానికి రుణాల వితరణ, ఎంఎస్ఎంఈలకు ఆర్థిక సహకారం, వార్షిక రుణ ప్రణాళికలపై బ్యాంకుల ప్రతినిధులు ఎంపీ, ఎమ్మెల్యేలకు నివేదికను అందజేశారు. 2025–26 సంవత్సరానికి జిల్లాలో బ్యాంకులకు నిర్దేశించబడిన వార్షిక రుణ ప్రణాళిక మొత్తం రూ. 21,261 కోట్లుగా నివేదికలో పేర్కొన్నారు. ఇందులో వ్యవసాయ రుణాలకు కేటాయింపు రూ. 13,845 కోట్లు. మొత్తం ప్రణాళిక వ్యయంలో ఇది 65.11%. డిసెంబర్, 2025 నాటికి బ్యాంకులు డిఆర్డిఏ పరిధిలోని 15,535 గ్రూపులకు రూ. 1,421.17 కోట్ల రుణ లక్ష్యం నిర్దేశించుకోగా, ఇప్పటివరకూ 13,562 గ్రూపులకు రూ. 1,233.67 కోట్లు ఆర్థిక సహాయం అందించాయి. 2025–26 ఆర్థిక సంవత్సర లక్ష్యంలో ఇది 77.13%. మెప్మా పరిధిలోని 2,050 గ్రూపులకు రూ. 205 కోట్ల లక్ష్యానికి గాను, 1,127 గ్రూపులకు రూ. 134.63 కోట్లు ఆర్థిక సహాయం అందించినట్లు బ్యాంకర్లు తెలియచేశారు.పీఎం సూర్యఘర్ పథకంలో రుణ తిరస్కరణలు ఎక్కువగా ఉండటంపై బ్యాంకుల ప్రతినిధులను ఎంపీ పుట్టా మహేష్ కుమార్, ఎమ్మెల్యే చింతమనేని ప్రశ్నించారు. పీఎం స్వనిధి పథకం కింద వీధి వ్యాపారులకు ఇచ్చే రుణ పరిమితి పెంచే విషయం పరిశీలించాలని బ్యాంకర్లను ఎంపీ కోరారు. బ్యాంకుల ద్వారా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై ప్రజాప్రతినిధులకు సమాచారం ఇవ్వాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్, ఎమ్మెల్యే చింతమనేని కోరారు. చిన్న, మధ్యతరహా సంస్థలకు రుణ సహాయం అందించేందుకు తెచ్చిన పీఎంఈజిపి వంటి అనేక కేంద్ర పథకాల గురించి ప్రజలకు తెలియని పరిస్థితి ఉందని, వీటిపై ప్రజలకు అవగాహన కలిగేందుకు బ్యాంకుల ప్రతినిధులు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ సూచించారు. ఇతర జిల్లాలతో పోల్చితే ఏలూరు జిల్లాలో వ్యవసాయ రుణాలపై వడ్డీ రేటు ఎక్కువగా ఉందని, పంటల బీమా ప్రీమియం కూడా ఎక్కువగా ఉందని, తగ్గించాలని, బ్యాంకర్లకు సూచించిన ఎంపీ, రుణాల వసూళ్లపై కూడా శ్రద్ధ వహించాలని బ్యాంకుల ప్రతినిధులకు సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో ఎంపీ పుట్టా మహేష్ కుమార్, ఎమ్మెల్యేలు చింతమనేని ప్రభాకర్, ఉంగుటూరు ఎమ్మెల్యే ధర్మరాజు, కలెక్టర్ వెట్రి సెల్వి, బ్యాకింగ్ రంగ ప్రతినిధులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# క్రికెట్ లో విజేతలుగా నిలిచిన యువతకు బహుమతులు అందజేసిన - కొవ్వాసు

జీలుగుమిల్లి(శుభోదయం న్యూస్):

మండలంలోని చీడూరు గ్రామం ఆర్ అండ్ ఆర్ పునరావాస కాలనీ లో రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా క్రికెట్ టోర్నమెంట్ లో ఫైనల్ టీమ్ లు శుక్రవారం తలబడ్డాయి. ఫైనల్ లో వాడపల్లి టీమ్, పెద్దూరు టీమ్ లు మధ్య హోరాహోరీగా జరగగా వాడపల్లి టీమ్ విజేతగ, పెద్దూరు టీమ్ రన్నర్ గా నిలిచాయి. ఈ ఫైనల్ మెచ్ ను శాప్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి,ఎస్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు విజయ్ నాయక్ లు వీక్షించి విజతలను అభినందించారు. అనంతరం విజేత వాడపల్లి టీమ్ కు మొదటి బహుమతి 20 వేలు రూపాయలు, రెండో బహుమతి పెద్దూరు కి పదివేల రూపాయలు అందజేశారు..ఈ సందర్భంగా శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి మాట్లాడుతూ ఈ మెగా టోర్నమెంట్ లో 20 టీములు పాల్గొన్నాయని అన్ని టీమ్ లు మంచి ప్రతిభను కనబరిచాయని అన్నారు. ఓటమి గెలుపుకు తొలిమెట్టని ఈ టోర్నమెంట్లో ఓడిన జట్లు మరో టోర్నమెంట్ లో విజయాలు సాధించేందుకు కృషి చేయాలని అన్నారు. విజేతగా నిలిచిన



వాడపల్లి టీమ్ ను రన్నర్ గా నిలిచిన పెద్దూరు టీమ్ ను ఆమె అభినందించారు. విజయాలు పరంపర కొనసాగించాలని సూచించారు. ప్రతి సంవత్సరం క్రీడాకారులకు తమ సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో చీడూరు సర్పంచ్ విజయలక్ష్మి, ఉప సర్పంచ్ రామలక్ష్మి, క్రీడాకారులు స్థానిక ప్రజలు తదితరులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## సాటివారికి సహాయపడటం ప్రధాన లక్ష్యం స్వచ్ఛంద సేవా సంస్థ

బాపట్ల జిల్లా(శుభోదయం న్యూస్):



మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ కర్లపాలెం వారు బాపట్ల ప్రభుత్వ ఆసుపత్రిలో వేడి నీరు లభించకపోవడం వల్ల బాలింతలు పసిబిడ్డలు ఇబ్బందులు పడుతున్నారని తెలిసి మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులైన మాడసాని బాలాజీ రెండు గీజర్లు పండ్లు బాపట్ల శాసనసభ్యులు వేగేసిన నరేంద్ర వర్మ సమక్షంలో బాపట్ల గవర్నమెంట్ హాస్పటల్ వారికి అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మానవత స్వచ్ఛంద సంస్థ కర్లపాలెం ప్రెసిడెంట్ సుబ్బారావు, కార్యదర్శి మందపాటి పరమానంద కుమార్, బేతాళం నాగరాజ్ బాపట్ల స్వచ్ఛంద సేవా సంస్థ మానవతాసభ్యులు ప్రముఖ లాయరు కళ్ళం హరినాద్ రెడ్డి, బోరుగడ్డ జీవన్, మామిడాల మంగయ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## విద్యా దీవెన స్టడీ మెటీరియల్ పంపిణీ చేస్తున్న నాయకులు

బాపట్ల జిల్లా(శుభోదయం న్యూస్):



వి.రాజు పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పిల్లలకు విద్యా దీవెన స్టడీ మెటీరియల్ పంపిణీ చేస్తున్న నాయకులు,కర్లపాలెం మండలంలోని ఎం.వి.రాజుపాలెం జిల్లా ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పిల్లలకు విద్యా దీవెన స్టడీ మెటీరియల్స్ పంపిణీ చేస్తున్న కర్లపాలెం జడ్పిటిసి పిట్ల వేణుగోపాల్ రెడ్డి, కర్లపాలెం మండల తెలుగు యువత అధ్యక్షులు ఆట్ల బాలశంకర్ రెడ్డి, పేరెంట్స్ కమిటీ చైర్మన్ పులుగు రాంబాబు రెడ్డి (అగ్గి రాముడు), కర్లపాలెం మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు పిట్టు విజయ భాస్కర్ రెడ్డి ఉపాధ్యాయులు పాల్గొన్నారు,

## సూర్యలంక సముద్రం ప్రాంతంలో అభివృద్ధి పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే నరేంద్ర వర్మ

బాపట్ల జిల్లా(శుభోదయం న్యూస్):



బాపట్ల మండలం సూర్య లంక సముద్ర ప్రాంతంలో అభివృద్ధి పనుల పురోగతిని బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పరిశీలించారు. ఈ సందర్భం గా సూర్యలంక బీచ్ ని ప్రపంచ పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు స్వదేశీ దర్శన్ 2.0 కింద 97 కోట్ల నిధులతో పనులు చేపట్టినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా నిర్వహిస్తున్న పనులపై ఆయన ఆరా తీశారు. అభివృద్ధి పనులకు సంబంధించి నిర్మాణాలకు కేటాయించిన స్థలమును మ్యాప్ ద్వారా ఎమ్మెల్యే పరిశీలించారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. పనులు వేగంగా ఒకదాని వెంట ఒకటి జరగాలని ఆయన కాంట్రాక్టర్లకు సూచించారు. పనులను నాణ్యతతో పూర్తి చేయాలన్నారు. సూర్యలంక బీచ్ లో చేపట్టిన పనులన్నీ సెప్టెంబర్ నెలాఖరు లోపు పూర్తి చేయాలని, పనుల పురోగతికి సంబంధించి వారం వారం నివేదికను అందజేయాలని ఆయన పర్యాటకశాఖ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ కావూరి శ్రీనివాసరెడ్డి, బాపట్ల తహసిల్దార్ సలీమా, బాపట్ల మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ముక్కామల సాంబశివరావు, మండల ఎంపీడీవో, సర్వేయర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## సన్ షేయిన్ స్కూల్ అంబరాన్ని అంటిన సంబరాలు... ఆట పాటలతో ముందస్తు పండగ వాతావరణం...

పొదిలి జిల్లా, స్టాపర్(శుభోదయం న్యూస్):



మార్కాపురం జిల్లా పొదిలి పట్టణం లో సన్ షేయిన్ ఘనంగా సంక్రాతి సంబరాలు విద్యార్థుల చే ఆటలు పాటలు డాన్స్ లు భోగి మంటలు గాలి పటాలు ముగ్గులు వేసి జరుపుకున్నారు అన్ని కార్యక్రమాలను స్కూల్ యాజమాన్యం దగ్గరుండి ఎంతో శ్రద్ధ తో మన తెలుగు తనం ఉట్టిపడేలా సాంప్రదాయ రుచులతో జరిపారు పిల్లలకు చదువుతో పాటు పండుగల విశిష్టత గొప్పతనం తెలియచేసారు అని విద్యర్థుల తల్లీ తండ్రులు ఎంతో సంతోషించారు

## ఎలక్ట్రానిక్ ఆటోని పంచాయతీకి అప్పగింత

బాపట్ల జిల్లా(శుభోదయం న్యూస్):



చెత్త సేకరించేందుకు కర్లపాలెం పంచాయతీకి స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ వారు ఇచ్చిన ఎలక్ట్రానిక్ ఆటోను పంచాయతీ కి అప్పగిస్తున్న ఎంపీడీఓ అద్దురి శ్రీనివాసరావు, డిప్యూటీ ఎంపీడీఓ,పంచాయతీ ఇంచార్జి పద్మావతి,

# ఘనంగా సంక్రాంతి సంబరాలు

ఏలూరు జిల్లా, ప్రతినిధి -ప్రసాద్ (శుభోదయం న్యూస్):



ఏలూరు జిల్లా స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల చింతలపూడిలో కల్చరల్ కమిటీ ఆధ్వర్యంలో ది.9/1/26 న ముందస్తు సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. పి శ్రీనివాసరావు మాట్లాడుతూ సంక్రాంతి మన భారతీయ సంస్కృతిలో అత్యంత ప్రాచీనమైన, శాస్త్రీయమైన పండుగ. ఇది కేవలం పంట పండుగ మాత్రమే కాదు జీవన తత్వాన్ని బోధించే పండుగ. సూర్యుడు దక్షిణాయనం నుంచి ఉత్తరాయణానికి ప్రయాణించే శుభ సమయాన్ని సూచించే ఈ పండుగ, మన జీవితాల్లో కూడా కొత్త వెలుగులు తీసుకురావాలని సందేశాన్ని విద్యార్థులకు అందించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎన్. జె .కె నరేంద్ర కుమార్ మాట్లాడుతూ మూడు రోజులుగా జరుపుకునే ఈ పండుగలో భోగి: పాత అలవాట్లు, అలసత్వం, నెగెటివిటీని అగ్నిలో వేసి, కొత్త ఆలోచనలకు స్వాగతం పలుకుతుంది. మకర సంక్రాంతి: కృతజ్ఞత భావాన్ని నేర్పుతుంది. రైతులకు, ప్రకృతికి, సూర్యుడికి మన కృతజ్ఞతను తెలియజేస్తాం. కనుమ: పశువులు, వ్యవసాయం, గ్రామీణ జీవన విలువలను గుర్తు చేస్తుందనీ విద్యార్థులతో ముచ్చటించారు. కల్చరల్ కమిటీ కోఆర్డినేటర్ డా .బి సరస్వతి మాట్లాడుతూ కష్టపడితే ఫలితం తప్పకుండా వస్తుంది.రైతు విత్తనాన్ని నాటి, శ్రమించి, పంటను పండిస్తాడు. అదే విధంగా మీరు కూడా చదువులో శ్రమిస్తే, విజయం మీ దరిదాపుల్లోనే ఉంటుంది. ఈ పండుగ మనకు ఐక్యత, సహకారం, సాంస్కృతిక గౌరవం నేర్పుతుంది. కులమత భేదాలు లేకుండా అందరూ కలిసి జరుపుకునే పండుగ కావడం వల్ల, సామాజిక సమానత్వానికి ఇది ప్రతీక అనే హితబోధ చేశారు. ఈ సందర్భంగా ముందుగా కళాశాల ప్రిన్సిపాల్ మరియు వైస్ ప్రిన్సిపల్ భోగిమంటలతో మొదలుపెట్టి తదుపరి కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. విద్యార్థులకు వాల్ పెయింటింగ్, ముగ్గుల పోటీ, గాలిపటాల ఎగరవేయు పోటీ కళాశాలలో నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో విద్యార్థులు ఆసక్తిగా పాల్గొని వారి నైపుణ్యాలను చాటుకున్నారు. గెలుపొందిన విద్యార్థులకు మాజా కంపెనీ చింతలపూడి వారు వచ్చి ప్రథమ ద్వితీయ బహుమతులను అందించారు. అలాగే కళాశాల తరఫున కూడా బహుమతులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొని ఈ ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా ముగించడం జరిగింది.

# అంతర్జాతీయ మార్కెట్ ధరను అనుసంధానిస్తూ ఫార్ములా రూపొందించి కోకో గింజలకు ధర నిర్ణయించాలి

ఏలూరు జిల్లా, ప్రతినిధి -ప్రసాద్ (శుభోదయం న్యూస్):

విదేశీ కోకో గింజలు,కోకో ఉత్పత్తుల దిగుమతులపై సుంకాలు పెంచాలి.ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం ఆధ్వర్యంలో అమరావతి లోని సీఎంఓ లో కోకో రైతులు వినతి. ఏలూరు జిల్లా కోకో గింజలకు ధర పాలసీ ప్రకటించాలని, అంతర్జాతీయ మార్కెట్ ధరను అనుసంధానిస్తూ ఫార్ములా రూపొందించి ధర నిర్ణయించి కంపెనీలు కోకో గింజలు కొనుగోలు చేసేలా చర్యలు చేపట్టాలని, కోకో గింజలు, కోకో ఉత్పత్తులపై దిగుమతి సుంకం పెంచి దేశీయంగా రైతులకు ధర పెరిగేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో అమరావతి రాష్ట్ర సచివాలయం సీఎంఓలో శుక్రవారం వినతిపత్రం అందజేశారు. అనంతరం సచివాలయం వద్ద ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు, రిటైర్డ్ డిజిపి ఎ.బి. వెంకటేశ్వరరావు, రాష్ట్ర అధ్యక్షులు బొల్లు రామకృష్ణ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు పర్వతనేని సుబ్రహ్మణ్యేశ్వర రావు, పానుగంటి అచ్యుతరామయ్య, బోళ్ళ వెంకట సుబ్బారావు , కోనేరు సతీష్ బాబు, మున్నంగి సుబ్బారెడ్డి మాట్లాడారు. కోకో గింజలు కొనుగోలు కంపెనీలు సిండికేట్ గా మారి అంతర్జాతీయ మార్కెట్ ధరలు ఇవ్వకుండా ధరలు తగ్గించి వేసి రైతులను మోసగిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మన దేశ అవసరాలకు కావలసిన కోకో గింజలు 20% మాత్రమే దేశంలో ఉత్పత్తి జరుగుతున్నదని, 80% కోకో గింజలు,కోకో ఉత్పత్తులను దిగుమతులు చేసుకుంటున్నామని వివరించారు. కోకో దిగుమతులపై దిగుమతి సుంకాలు నామమాత్రంగా ఉండడం వలన విదేశీ కోకో ఉత్పత్తులను దిగుమతులు చేసుకుని దేశీయంగా రైతులకు అంతర్జాతీయ మార్కెట్ ధర చెల్లించడం లేదని చెప్పారు. కోకో దిగుమతులపై దిగుమతి సుంకాల పెంచేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆయిల్ పామ్ గెలలకు ధర నిర్ణయిస్తున్న విధంగా కోకో గింజలకు కూడా అంతర్జాతీయ మార్కెట్ ధరను అనుసంధానిస్తూ ఫార్ములా రూపొందించాలని అందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. ధర పాలసీ లేకపోవడంతో కంపెనీల ఇష్టా రాజ్యంగా మారిందని చెప్పారు. కోకో గింజలకు కంపెనీలు అంతర్జాతీయ మార్కెట్ ధర ఇవ్వకుండా మోసం చేసిన ఫలితంగా గత ఏడాది రూ.500 కోట్లు రైతులు నష్టపోయారని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని రూ.50 ప్రోత్సాహం అందించి కిలో కోకో గింజలకు రూ.500 ధర కల్పించారని లేకపోతే కోకో రైతులు




మరింతగా నష్టపోయేవారని చెప్పారు. ఈ సంవత్సరం ఈ నెల నుండి సీజన్ ప్రారంభమైందని ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్ లో కోకో గింజలకు రూ.550లకు పైగా ధర ఉండగా కంపెనీలు రూ.350లకు కొనుగోలు ప్రారంభించి గత రెండు రోజుల నుండి రూ.400 లకు రైతుల ఆందోళనతో ధర పెంచారని వివరించారు. అంతర్జాతీయ మార్కెట్ ధర రైతులకు చెల్లించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. దేశంలో అత్యధిక కోకో పంట సాగు విస్తీర్ణంలో, కోకో గింజలు మన రాష్ట్రమే మొదటి స్థానంలో ఉందని చెప్పారు. కేంద్ర కోకో పరిశోధనా కేంద్రాన్ని, రాష్ట్రంలో కోకో బోర్డును ఏర్పాటు చేయాలని ఫలితంగా కోకో రైతులకు మేలు జరుగుతుందని ఆదిశగా చర్యలు చేపట్టాలని కోరారు.

# హత్య కేసులో ముద్దాయికి జీవిత ఖైదు

ఏలూరు జిల్లా, ప్రతినిధి- ప్రసాద్ (శుభోదయం న్యూస్):







ఏలూరు కోర్టు మానిటరింగ్ సెల్ పర్యవేక్షణకు దక్కిన సత్ఫలితం నేరం జరిగిన మూడేళ్ల లోపే శిక్ష ఖరారు అధికారులను అభినందించిన జిల్లా ఎస్పీ శ్రీ కె ప్రతాప్ శివ కిషోర్ ఏలూరు జిల్లా పోలీస్ యంత్రాంగం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కోర్టు మానిటరింగ్ సెల్ పర్యవేక్షణలో మరో కీలక విజయం నమోదైంది. చింతలపూడి పోలీస్ స్టేషన్ పరిధిలో 2023లో జరిగిన ఒక మహిళా హత్య కేసులో, నేరం రుజువు కావడంతో ముద్దాయికి జీవిత ఖైదు మరియు జరిమానా విధిస్తూ ఏలూరు 2వ అడిషనల్ డిస్ట్రిక్ట్ & సెషన్స్ జడ్జ్ గౌరవ న్యాయమూర్తి శ్రీమతి యు. ఇందిరా ప్రియాదర్శిని నేడు చారిత్రాత్మక తీర్పునిచ్చారు. కేసు వివరాలు మరియు నేరం జరిగిన విధానంక్రైమ్ నెంబర్ 57/2023 (చింతలపూడి పిఎస్), సెక్షన్ నెంబర్ 193/2024. ముద్దాయి శ్రీకాకొల్లు సువర్ణరాజు (39), బందంచెర్ల గ్రామం. కంచర్ల సునీత ఏ గంగ (35). మరణించిన మహిళకు, ముద్దాయికి మధ్య ఉన్న వివాహేతర సంబంధం నేపథ్యంలో, ఆమె ఇతర వ్యక్తులతో ఫోన్లో మాట్లాడుతుందనే అసూయతో ముద్దాయి హత్యకు పన్నాగం పన్నాడు. ది 20-01-2023న చింతలపూడి మండలం బాలవారి గూడెం అడవికి ఆమెను తీసుకువెళ్లి, అక్కడ ఆమెపై దాడి చేసి, చీరతో ఉరి బిగించి అత్యంత కిరాతకంగా హత్య చేశాడు. అనంతరం సాక్ష్యాధారాలను మాయం చేసేందుకు శవాన్ని కొండ దిగువన రాళ్లపై పడేశాడు. న్యాయస్థానం విధించిన శిక్షలు గౌరవ న్యాయ మూర్తి ముద్దాయిపై మోపబడిన నేరాలు నిరూపించబడినట్లు ధృవీకరిస్తూ ఈ క్రింది శిక్షలు ఖరారు చేశారు సెక్షన్ 302 ఐపీసీ (హత్య): జీవిత ఖైదు మరియు రూ. 3,000/- జరిమానా. సెక్షన్ 201 ఐపీసీ 5 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష మరియు రూ. 1,000/- జరిమానా.ఈ కేసులో దర్యాప్తును అప్పటి చింతలపూడి ఇన్స్పెక్టర్ ఇప్పటి ఎస్ బి ఇన్స్పెక్టర్ శ్రీ ఎం.వి.ఎస్. మల్లేశ్వరరావు పూర్తి చేసి ఛార్జ్ షీట్ దాఖలు చేయగా, కోర్టు మానిటరింగ్ సెల్ అధికారులు సాక్షులను సకాలంలో కోర్టులో ప్రవేశపెట్టారు. అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ చింతమనేని రమేష్ పటిష్టమైన వాదనలు వినిపించారు.చింతలపూడి సిఐ క్రాంతి కుమార్, సిఎంసీ ఇన్స్పెక్టర్ ఎం. సుబ్బారావు, ఎస్ఐ సతీష్ కుమార్ మరియు హెడ్ కానిస్టేబుల్స్ ఎం. రాజేష్ ( హెచ్ సి 280), ఎం. నాగేశ్వరరావు ( హెచ్ సి 394), ఎం. శ్రీనివాస్ ( హెచ్ సి 1838), బి. మల్లికార్జున రావు ( హెచ్ సి 1897) సాక్ష్యాధారాల సేకరణలో మరియు సాక్షులను హాజరుపరచడంలో కీలక పాత్ర పోషించారు. బాధితులకు న్యాయం చేకూర్చడంలో కోర్టు మానిటరింగ్ సెల్ పాత్రను జిల్లా ఎస్పీ కొనియాడారు. ఈ కేసులో ప్రతిభ కనపరిచిన అధికారులను మరియు సిబ్బందిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. నేరస్తులకు శిక్ష పడేలా చేయడం ద్వారా సమాజంలో శాంతి భద్రతలను కాపాడవచ్చని ఈ సందర్భంగా ఎస్పీ పేర్కొన్నారు.

## తెలుగు సాంప్రదాయానికి పత్రిక సంక్రాంతి పండుగ

ఏలూరు జిల్లా, ప్రతినిధి -ప్రసాద్(శుభోదయం న్యూస్):



ఏలూరు జిల్లా కొయ్యలగూడెం మండలం తెలుగు సాంప్రదాయానికి ప్రతిక సంక్రాంతి పండుగ అని కొయ్యలగూడెం మండల పరిషత్ మాజీ అధ్యక్షులు మట్టా సత్యనారాయణ తెలిపారు. మండలంలో రేపల్లెవాడ గ్రామంలో ఉన్న మేద ఇంగ్లీష్ మీడియం స్కూల్ వద్ద కరస్పాండెంట్ నల్లూరి మధు ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణలో సంక్రాంతి సంబరాలను అంగరంగ వైభవంగా ఏర్పాటు చేయడం జరిగింది. ముఖ్య అతిథులుగా విచ్చేసిన టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ కమిటీ సభ్యురాలు గంగిరెడ్ల మేఘలాదేవి, మట్ట సత్యనారాయణ లు మాట్లాడుతూ తెలుగువారు కుటుంబ సమేతంగా, కుల మతాలకు అతీతంగా , జరుపుకునే పండుగ సంక్రాంతి పండుగ అని, అధునాతన టెక్నాలజీ తో ప్రపంచం ముందుకు దూసుకు వెళుతున్న తరుణంలో పాఠశాలల్లో విద్యార్థుల మధ్య కోలాహారంగా సంక్రాంతి సంబరాలు నిర్వహించడం ఆనందదాయకమని తెలిపారు. విద్యార్థిని విద్యార్థులు కూచిపూడి నాట్యాల తో, డ్యాన్సులతో, రంగవల్లులతో, గొబ్బెమ్మలతో, భోగి మంటలతో, ఎడ్ల బండితో, కోడిపుంజులతో మధురమైన పాత జ్ఞాపకాల తాటాకు ఇంటితో, చిన్నారులకు భోగి పళ్ళ అక్షింతల తో అంగరంగ వైభవంగా సంక్రాంతి సంబరాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ఎంపిటీసీ సభ్యులు మట్ట వనజాక్షి, గంటా శ్రీనివాస్, ప్రముఖ వ్యాపారవేత్త కొల్లూరు సత్తిబాబు, జంగ బాబ్జి, మంతెన సోమరాజు, కంభంపాటి సాయి కృష్ణ, కొల్లూరి శ్రీనివాస్, ప్రిన్సిపల్ ధనరాజు, విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి నిధులు కేటాయించిన ముఖ్యమంత్రికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు ఎమ్మెల్యే నరేంద్ర వర్మ

బాపట్ల జిల్లా(శుభోదయం న్యూస్):



పట్టణ అభివృద్ధికి మూడు కోట్ల రూపాయల నిధులు,బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు వెల్లడి కొత్త సంవత్సరంలో సరికొత్త ప్రగతితో బాపట్ల పురపాలక సంఘం లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. అందమైన నగరంగా బాపట్లను ఆవిష్కృతం చేసే క్రమంలో ఆయా నిధులను వెచ్చించేందుకు నిర్ణయించారు. భవిష్యత్తులో మరిన్ని నిధులను సమకూర్చటంతో పాటు, పట్టణ పరిధిలో అన్ని మౌలిక వసతులను మెరుగుపరిచే దిశగా చర్యలు చేపడుతున్నారు. లక్ష జనాభా కు సమీపంలో ఉన్న జిల్లా కేంద్రం బాపట్లను అన్ని విధాల అభివృద్ధి చేసే అవకాశాలపై దృష్టి సారించారు. ఈ నేపథ్యంలోనే కొత్త ఏడాదిలో తొలిసారిగా బాపట్ల పురపాలక సంఘానికి మూడు కోట్ల రూపాయల నిధులు మంజూరైనట్లు బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు వెల్లడించారు. మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి తో కలసి బాపట్ల విజన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇప్పటికే బాపట్ల పురపాలక సంఘంలో గత ఏడాది పాతిక కోట్ల రూపాయల పైచిలుకు అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయటం జరిగిందని చెప్పారు. రోడ్ల నిర్మాణం, అందమైన పార్కులు, చెత్త సేకరణకు సంబంధించి దాదాపు 8 కోట్లతో నిర్మాణాత్మకమైన ప్రణాళిక అమలు చేయడం జరిగింది. సెంట్రల్ లైటింగ్ , గ్రీనరీ కోసం కోటి రూపాయల వరకు వెచ్చించారు. తాజాగా ఒక దశాబ్ద కాలంగా మరమ్మత్తులకు నోచుకోని మంచినీటి పైపులైన్ల ఏర్పాటుకు చర్యలు చేపట్టారు. ప్రభుత్వం మంజూరు చేసిన మూడు కోట్ల రూపాయలతో తాజాగా టీచర్స్ కాలనీ లో బైపాస్ రోడ్డు ను కలుపుతూ కోటి రూపాయల వ్యయంతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నారు. చిల్లర గొల్లపాలెం కాలనీలో డ్రైనేజీల నిర్మాణం కోసం 30 లక్షలు కేటాయించారు. రాజీవ్ గాంధీ కాలనీలో డ్రైన్ల ఏర్పాటుకు 50 లక్షలు, 11వ వార్డు శ్రీనివాసన్ నగర్ కాలనీలో 10 లక్షలు డ్రైనేజీల అభివృద్ధికి వెచ్చించబోతున్నారు. వివేకానంద కాలనీలో సిసి రోడ్ల నిర్మాణానికి పది లక్షలు, పాలిటెక్నిక్ కళాశాల వద్ద బీటీ రోడ్ల కోసం కోటి రూపాయలు ఖర్చు చేయబోతున్నారు. భవిష్యత్తులో బాపట్ల పట్టణ అభివృద్ధికి మరిన్ని నిధులు వెచ్చించేందుకు కృషి జరుగుతున్నట్లు ఎమ్మెల్యే నరేంద్ర వర్మ తెలిపారు. బాపట్ల అభివృద్ధికి నిధులు కేటాయించిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, పురపాలక మంత్రి నారాయణ , మంజూరుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేంద్ర వర్మ కృతజ్ఞతలు తెలిపారు.

## దేవాదాయ శాఖ భూములు పరీక్షించాల్సిన బాధ్యత అధికారులపై ఉంది జిల్లా కలెక్టర్ వి వినోద్ కుమార్

బాపట్ల జిల్లా(శుభోదయం న్యూస్):



దేవదాయశాఖ భూములను పరిరక్షించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తెలిపారు. దేవాదాయశాఖ భూముల పరిరక్షణ జిల్లా స్థాయి కమిటీ సమావేశం శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. దేవాదాయ భూముల దస్త్రాలన్ని పకడ్బందీగా ఉంచాలని కలెక్టర్ ఆదేశించారు.

## శ్రీ సరస్వతి విద్యా మందిర్ లో ముందస్తు సంక్రాంతి వేడుకలు


తనకల్లు , రిపోర్టర్ రవీంద్ర(శుభోదయం న్యూస్)



తనకల్లు మండలం కొక్కంటి క్రాస్ లోని శ్రీ సరస్వతి విద్యా మందిర్ హై స్కూల్ నందు ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. పిల్లలు రంగుల ముగ్గులతో ఆటల పాటలతో భోగి పనులతో అలరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చైర్మన్ గారు వై. సనత్ కుమార్ పాల్గొనడం జరిగింది పండగ విశిష్టత గురించి పిల్లలను ఉద్దేశించి అనేక విషయాలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ పి జి నరేష్ ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## ఘనంగా సోంపాలెం నాగభూషణం పుట్టినరోజు వేడుకలు. శుభాకాంక్షలు తెలిపిన వివిధ పార్టీ నాయకులు

తనకల్లు , రిపోర్టర్ రవీంద్ర(శుభోదయం న్యూస్):




గౌరవ శాసనసభ్యులు శ్రీ కందికుంట వెంకట ప్రసాద్ గారి వీరాభిమాని హాస్పిటల్ డెవలప్మెంట్ డైరెక్టర్ సోంపాలెం నాగభూషణ గారి జన్మదిన వేడుకలు ఘనంగా జరిపిన తెదేపా జనసేన వివిధ పార్టీ నాయకులు కొక్కంటి క్రాస్ నందు అంబేద్కర్ సర్కిల్లో బాణ సంచాలను కాల్చుతూ కేక్ కట్ చేసి భారీగా సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మహాకూటమి నాయకులు మరియు మహిళలు విద్యావంతులు పాల్గొన్నారు.

# "అంబరాన్ని" తలపించిన ఎమ్మెల్యే చిర్రి జన్మదిన వేడుక

**జీలుగుమిల్లి(శుభోదయం న్యూస్):**

కొయ్యలగూడెం మార్కెట్ యార్డ్‌లో పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పుట్టినరోజు సంబరాలు అంబరాన్ని తలపెట్టేలా జరిగాయి. ఎమ్మెల్యేగా తన అపూర్వ విజయాన్ని సాధించడంలో ప్రత్యక్షంగా, సహకరించిన ప్రతి ఒక్కరికీ ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పేరు, పేరున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ పుట్టినరోజు వేడుకలను విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషించిన కూటమి నాయకులు, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, యువ నాయకులు, మహిళా నాయకులు, అలాగే కార్యక్రమాన్ని విస్తృతంగా ప్రజలకు చేరవేసిన మీడియా మిత్రులు, శాంతి భద్రతలు, ఏర్పాట్లలో సహకరించిన పంచాయతీ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు ఇతర సేవా సంస్థల ప్రతినిధులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నియోజకవర్గ ప్రజలు తనపై చూపుతున్న అపారమైన ప్రేమాభిమానాలు, నమ్మకం తనకు మరింత బాధ్యతను పెంచాయని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పేర్కొన్నారు. ప్రజల ఆశీస్సులు, అభిమానంతో నియోజకవర్గంలో మరింత సమర్థవంతమైన పాలనను



అందిస్తూ, అన్ని వర్గాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. గ్రామాల అభివృద్ధి, మౌలిక సదుపాయాల విస్తరణ, రహదారులు, తాగునీరు, విద్య, వైద్య




సేవలు, ఉపాధి అవకాశాల కల్పన వంటి అంశాలకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతానని స్పష్టం ఎమ్మెల్యే చేశారు.ం

# విద్యార్థులు క్రీడలపై దృష్టి సారించాలి

**- కొవ్వాసు జగదీశ్వరి**

**పోలవరం ప్రతినిధి(శుభోదయం న్యూస్):**

సంక్రాంతి పండుగను పురస్కరించుకుని పోలవరం హై స్కూల్ గ్రౌండ్ లో స్థానిక యువత ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి, పోలవరం డిఎస్పి ఎం.వెంకటేశ్వరరావు , ఎస్.ఐ పవన్ కుమార్ , ప్రాజెక్టు జిఎం గంగాధర్, ఎస్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు విజయ్ నాయక్ పాల్గొని క్రికెట్ పోటీలను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా టోర్నమెంట్ లో పాల్గొనే జట్లకు పలు సూచనలు చెప్పారు. కప్పు సాధించే దిశగా ప్రతి జట్టు కృషి చేయాలన్నారు. అనంతరం "స్ఫూర్తి "దినపత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ, గేమ్స్ పై దృష్టి సారించాలన్నారు. టోర్నమెంట్ నిర్వహిస్తున్న నిర్వాహలను ఆమె అభినందించారు. ప్రతి సంవత్సరం యువతకు ఆటలు పోటీలు నిర్వహించాలని ఆమె



సూచించారు. అందుకు తమ సహాయ సహకారాలు అందిస్తామన్నారు. క్రీడల వల్ల మానసిక ఉల్లాసం, శారీరిక దృఢత్వంతో పాటు ఆనందం కలుగుతాయి అన్నారు. అనంతరం పోలవరం డీఎస్పీ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా యువత క్రీడలు పోటీల్లో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. జూద క్రీడలకు, అసాంఘిక కార్యక్రమాలకు, బెట్టింగులకు యువత దూరంగా ఉండాలని వాటికి అలవాటు పడి జీవితాలను పాడు చేసుకోవద్దని సూచించారు. ఎస్.ఐ పవన్ కుమార్



మాట్లాడుతూదటోర్నమెంట్ జరిగే సమయంలో ఏ విధమైన అల్లర్లు, తగాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని నిర్వాహలకు సూచించారు. గెలుపోటములకు అతీతంగా యువత క్రీడా స్ఫూర్తితో ఆడాలన్నారు. ఈ టోర్నమెంట్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మేన్ ఆఫ్ ది మ్యాచ్ విన్నర్ కు పోలవరం పోలీస్ డిపార్ట్మెంట్ తరఫున ట్రోఫీ అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ నిర్వాహకులు, క్రీడాకారులు, స్థానిక యువత తదితరులు పాల్గొన్నారు

# బస్టాండ్లు శుభ్రంగా,సుందరంగా ఉండాలి జిల్లా కలెక్టర్ వి వినోద్ కుమార్

**బాపట్ల జిల్లా(శుభోదయం న్యూస్):**

కేంద్రం నుండి హైదరాబాద్, బెంగుళూరు,ఒంగోలు కు బస్ సర్వేసులు నడపాలి,బాగా పని చేసిన అధికారులకు గుర్తింపు ఉంటుంది,జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్,ఐ. ఏ.ఎస్.,బాపట్ల, జనవరి 09 : ఆర్ టి సి బస్టాండ్లు నందు ప్రయాణికులకు సీటింగు, వెయిటింగ్, త్రాగునీరు, మరుగుదొడ్లు వంటి సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ పేర్కొన్నారు.శుక్రవారం స్థానిక జిల్లా కలెక్టరేట్ లోని న్యూ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు ఏపీ పి ఆర్టీసీ ఆర్ యం విమల,డిపో మేనేజర్లతో బాపట్ల జిల్లాలోని ఆర్టీసీ అందిస్తున్న సేవలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్ టి సి బస్టాండ్లు నందు ప్రయాణికులకు సీటింగు, వెయిటింగ్, త్రాగునీరు, మరుగుదొడ్లు వంటి సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత ఆర్టీసీ అధికారులపై ఉందన్నారు. బస్టాండ్ నందు ప్లాట్ ఫారములు, ప్రతి రోజు పినాయల్ తో శుభ్రపరచడం తో పాటుగా బస్టాండ్ లో ప్రాంతాలను పరిశుభ్రముగా ఉంచాలన్నారు. ప్రతి బస్టాండ్ నందు ఆర్ ఓ త్రాగు నీరు ప్లాంట్ ఏర్పాటు చేయాలని, బస్టాండ్ ఆవరణలో ఉన్న భవనాలకు కాంపౌండ్ వాల్ చెట్ల కు పెయింటింగ్స్ వేయించాలని, ప్రయాణకులకు బస్ టైమింగ్స్ వంటి పూర్తి సమాచారం తెలియపరిసే బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. అనవసరమైన బ్యానర్స్ కట్ అవుట్లను తొలగించాలన్నారు. బస్టాండు ల నందు మరుగుదొడ్ల మర్మతులు వెంటనే చేయాలని ఆదేశించారు. డ్రైవర్లు, కండక్టర్లు ఆర్ టి సి అధికారులు ప్రజలతో మర్యాదపూర్వకంగా నడుచుకోవలన్నారు. ప్రయాణికులతో మర్యాద పూర్వకంగా నడుచుకొనే విదంగా మరియు డ్రైవర్లు రాష్ డ్రైవింగ్ చేయకుండా శిక్షణలు ఇవ్వాలన్నారు.ఆర్ టి సి సంస్థ ద్వారా ప్రజా సానుకూలత పెంచే విదంగా ఆర్ టి సి అధికారులు సిబ్బంది పని చేయాలన్నారు. ఆర్ టి సి పై ప్రయాణకులకు నమ్మకం కలిగే విధంగా ఆర్టీసీ అధికారులు పనిచేయాలని బాగా పని చేసిన అధికారుల కు అవార్డులు అందజేయడం జరుగుతుందన్నారు.హైదరాబాద్, బెంగళూరు ముఖ్య పట్టణాలకు బాపట్ల జిల్లా కేంద్రం నుండి బస్సులు నడపాలని ఆర్ఎం ను ఆదేశించారు. బాపట్ల జిల్లా కేంద్రం నుండి హైదరాబాదుకు ఇంద్ర ఏసి బస్సులు 2 సర్వీసులు నడపాలని, అదేవిధంగా జిల్లా కేంద్రం నుండి రేపల్లెకు ఎక్స్ప్రెస్ బస్ నడపాలని, చీరాల బాపట్ల పొన్నూరు తెనాలి కి, బాపట్ల చీరాల,ఒంగోలు కు,బాపట్ల చుండూరు మోదుకురు కు బస్ నడపాలని ప్రజలు కోరుతున్నారని తెలిపారు.



ఇంకొల్లి,బుధవాడ,అడ్డంకి కి బస్ నడపాలని,బాపట్ల నుండి పర్చూరు కు బస్సులు పెంచాలని ప్రజలు కోరుతున్నారని తెలిపారు. సంక్రాంతి పండగ సందర్భంగా జిల్లా కేంద్రం నుండి వివిధ ప్రాంతాలకు ప్రత్యేకంగా 30 బస్సు సర్వేసులు నడపడం జరుగుతుందని రీజనల్ మేనేజర్ విమల జిల్లా కలెక్టర్ కు తెలియజేసారు. ఈ సమావేశంలో చీరాల,రేపల్లె డిపో మేనేజర్లు జె.శ్యామల,వెంకటరమణ, టీం మరియు ట్రాఫిక్ సుపెరువైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఐసి బీమా పాలసీ... ప్రజల భవిష్యత్తుకు భరోసా

**మంత్రాలయం మండలం,**
**రిపోర్టర్ -రవి(శుభోదయం న్యూస్):**

మంత్రాలయం నియోజకవర్గ ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి ఎల్ఐసి పాలసీలు ప్రజలకు ఎంతో భరోసాగా నిలుస్తాయని పేర్కొన్నారు. అలాగే ఏజెంట్లకు ఎదురవుతున్న ఇబ్బందులను త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. శుక్రవారం మంత్రాలయం మండల కేంద్రంలోని హెచ్ఆర్బి కళ్యాణ మండపంలో లైఫ్ ఇన్సూరెన్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా కడప డివిజన్ ఆధ్వర్యంలో నిర్వహించిన విజ్ఞాన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే గారికి ఎల్ఐఎఫ్ఐ అధ్యక్షులు జయభారతి రెడ్డి, కమిటీ సభ్యులు పూలవర్షం, బోకే, శాలువతో ఘన స్వాగతం పలికి సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే, 1956లో కేవలం 5 లక్షలతో ప్రారంభమైన ఎల్ఐసి ఇప్పుడు భారీగా అభివృద్ధి చెంది ప్రజల ఆర్థిక భద్రతకు బలమైన ఆధారంగా నిలిచిందని కొనియాడారు. ప్రమాదాలు, అనారోగ్యాలు వంటి కష్టకాలంలో కుటుంబాలకు ఎల్ఐసి అండగా నిలబడుతుందని వివరించారు. ఏజెంట్ల




సమస్యలపై మాట్లాడుతూ, 50 వేలు మించి కమిషన్ పొందే ఏజెంట్ల రేషన్ కార్డు తొలగింపు, ప్రోఫోషన్ ట్యాక్స్ వంటి ఇబ్బందులను వైఎస్ఆర్సిపి అధికారంలోకి వచ్చిన వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఏజెంట్లకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూస్తామని భరోసా కల్పించారు. ప్రతి ఒక్కరూ తమ సామర్థ్యానికి తగిన ఎల్ఐసి పాలసీ తీసుకుని కుటుంబ భవిష్యత్తును సురక్షితం చేసుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

# మంచాలమ్మదేవికి వెన్నతో అలంకారం భక్తుల మనసులు హత్తుకున్న దివ్య దృశ్యం

**మంత్రాలయం మండలం, రిపోర్టర్ -రవి**
**(శుభోదయం న్యూస్):**



భక్తి శ్రద్ధలతో పూజలు అందుకుంటున్న మంచాలమ్మ దేవి ఆలయంలో ఈ రోజు అద్భుతమైన వెన్నతో అలంకారం జరిగింది. దేవి విగ్రహాన్ని పూర్తిగా తాజా వెన్నతో అలంకరించడంతో ఆలయం మొత్తం దివ్యమైన సుగంధాలతో నిండిపోయింది. ఈ అలంకారానికి గ్రామస్తులు, ఆలయ పూజారులు శాస్త్రోక్తంగా దేవి విగ్రహాన్ని మొదటి అభిషేకం చేసిన తర్వాత, పూలు, ఆభరణాలతో పాటు వెన్నతో అలంకరించారు.ఈ అలంకారం చూసిన భక్తులు భక్తిపారవశులైపోయారు. చిన్నారులు పెద్దలు అందరూ దేవి సన్నిధిలో గంటల తరబడి సేవలు చేశారు.

# దేశవ్యాప్త ప్రజాఉద్యమం లో భాగస్వాములు కండి సిఐటియు జిల్లా నాయకులు ఎస్ కె బషీర్

**నాగార్జునసాగర్(శుభోదయం న్యూస్):**



కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక,రైతు, వ్యవసాయ కార్మిక రంగాల వ్యతిరేక విధానాలకు నిరసనగా చేపట్టిన జీపు జాతర ప్రదర్శన,సభలను విజయవంతం చేస్తూ దేశ వ్యాప్త ఉద్యమంలో భాగస్వాములు కావాలని సిఐటియు జిల్లా నాయకులు ఎస్ కె బషీర్ పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా జనవరి 8వ తేదీ నుండి ఫిబ్రవరి 12వ తేదీ వరకు చేపట్టిన జీపు జాత శుక్రవారం నందికొండ మున్సిపాలిటీ నాగార్జునసాగర్ కు చేరుకుంది. ఈ సందర్భంగా ఎస్ కె బషీర్ మాట్లాడుతూ కార్మికులకు సంబంధించిన 44 చట్టాలను రద్దుచేసి 4 కోడ్ లు,మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకాన్ని రద్దుచేసి తీసుకువచ్చిన వీబి రామ్ జి చట్టాన్ని,జాతీయ విత్తన,విద్యుత్ సవరణ బిల్లును రద్దు చేయాలని డిమాండ్ తో జీపు జాత కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు. కార్మిక,రైతు, వ్యవసాయ కూలీ,కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ రాష్ట్రవ్యాప్తంగా సిఐటియు ఆధ్వర్యంలో కార్మిక, రైతు, వ్యవసాయ కూలీ సంఘం సంయుక్తంగా దశలవారీగా నిర్వహిస్తున్న ఈ నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు ఆనంద్ పాల్, రోశయ్య, గోవింద్,నందికొండ మున్సిపాలిటీ కార్మికులు శివ, తాహెర్,వ్యవసాయ కార్మిక సంఘం నుండి రవి నాయక్, కృష్ణారెడ్డి,కొండలు తదితరులు పాల్గొన్నారు.

# కొయ్యలగూడెం మండలంలో గ్రామ రెవెన్యూ సదస్సులు

**ఏలూరు జిల్లా, ప్రతినిధి -ప్రసాద్(శుభోదయం న్యూస్):**



ఏలూరు జిల్లా ప్రభుత్వం ద్వారా ఈనె ల రెండవ తేదీ నుండి గ్రామాలలో నిర్వహిస్తున్న గ్రామ సభలలో రైతులకు ఇచ్చే పట్టాదారు పాసు పుస్తకాలను రైతులంతా తీసుకొని సద్వినియోగం చేసుకోవాలని రెవెన్యూ డివిజనల్ అధికారి వెంకటరమణ పేర్కొన్నారు. మండలంలో గవరవరం గ్రామంలో శుక్రవారం ఏర్పాటుచేసిన గ్రామసభ కార్యక్రమానికి ఆమె హాజరయ్యారు. తాసిల్దార్ నాగరాజు తో కలిసి ఆమె రాజముద్ర కలిగిన పట్టాదారు పాసు పుస్తకాలను రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు యాగంటి హరిబాబు, నల్లూరి గోపికృష్ణ, రెవిన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# ప్రీమియర్ లీగ్ క్రీడా పోటీలు ప్రారంభించిన కొవ్వాసు

**పోలవరం ప్రతినిధి(శుభోదయం న్యూస్):**



సంక్రాంతి క్రీడా సంబరాలలో భాగంగా పోలవరం నియోజకవర్గం బుట్టాయిగూడెం లో యువజన సంఘం ఆధ్వర్యంలో గురువారం ప్రీమియర్ లీగ్ క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి పాల్గొని క్రీడలను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కొవ్వాసు జగదీశ్వరి మాట్లాడుతూ సంక్రాంతి పండగకు యువత జూదాలకు దూరంగా ఉంటూ సాంప్రదాయ క్రీడల వైపు ఆసక్తిని చూపించాలన్నారు. జూదం డబ్బును మనశ్శాంతిని పోగొడితే సాంప్రదాయ ఆటలు శారీరక దృఢత్వాన్ని మానసిక ఉల్లాసాన్ని అందిస్తాయి అన్నారు. గెలుపోటములకు అతీతంగా ఆటపై దృష్టి సారించి గిరిపే లక్ష్యంగా కృషి చేయాలని క్రీడాకారులను ప్రోత్సహించారు. కూటమి ప్రభుత్వంలో క్రీడాకారులకు ఎన్నో మంచి అవకాశాలు ఉన్నాయని, యువత తెలుసు కోవాలని ఆమె సూచించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా క్రీడా పోటీలు నిర్వహించిన నిర్వాహకులను ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు విజయ్ నాయక్, బుట్టాయిగూడెం ఎస్.ఐ దుర్గా మల్లేశ్వరరావు , రాష్ట్ర నాయకులు ఆర్గనైజింగ్ సెక్రటరీ దుర్గారావు, టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షులు యరమల్ల రాజు, కొవ్వాసు శివ శంకర శ్రీనివాస్ దొర, డాక్టర్ సురేష్ , వెంకటేశ్వరరావు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ కె.ఎస్ జవహర్ని గజమాలతో సత్కరించిన జాతీయ కన్వీనర్ పొలిమేర హరికృష్ణ

ఏలూరు జిల్లా, ప్రతినిధి -ప్రసాద్ (శుభోదయం న్యూస్):

ఏలూరు జిల్లా తొలిసారి అధికార పర్యటనలో భాగంగా ఏలూరు విచ్చేసిన రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్, మాజీ మంత్రివర్యులు కె ఎస్ జవహర్ ని స్థానిక రెవెన్యూ గెస్ట్ హౌస్ లో మర్యాదపూర్వకంగా కలిసి, చింతలపూడి ఎత్తిపోతల పథకశీ లో భూమీ ఇచ్చిన నేకునూరి చంద్రయ్య అనే వ్యక్తికి నగదు అందలేదని అతను తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారని ఈ పథకానికి సంబంధించి నిధులు లేకపోయినా,, కమిషన్ చైర్మన్ వారికి, జిల్లా కలెక్టర్ వారికి కలిగిన విస్తృత అధికారాలను ఉపయోగించి, తక్షణమే ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని హరికృష్ణ చైర్మన్ ని కలిసి విన్నవించారు , ఈ మేరకు గ్రీవెన్స్ లో హరికృష్ణ సంబంధిత పత్రాలను అందజేశారు అదేవిధంగా పోలవరం ముంపు బాధితులు కొంతమందికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ నిధులు అందలేదని, వేలేరుపాడు మండలం రుద్రంపేట గ్రామానికి చెందిన వీరయ్య కు చెందిన సర్వే నెంబరు 69 ,49



భూములలో అతనికి కొంత అమౌంట్ మాత్రమే ఇచ్చారు, ఇంకా ఎక్కువ మొత్తంలో అమౌంట్ అందవలసి ఉందని, ఈ అంశాలను పరిశీలించి ఆయా బాధితులకు రావాల్సిన అమౌంట్ ఇప్పించమని చైర్మన్ కె ఎస్ జవహర్ ని కోరినట్లు హరికృష్ణ చెప్పారు కె.ఎస్ జవహర్ ని తొలుత గజమాల తో సత్కరించిన జాతీయ సీనియర్ దళిత నేత, అసెంబ్లీ స్థానాల పెంపు సాధన సమితి జాతీయ కన్వీనర్, డాక్టర్ పొలిమేర హరికృష్ణ అన్న, రాష్ట్ర ఎమ్మార్పీఎస్ సీనియర్



నాయకులు బయ్యారపు రాజేశ్వరరావు, జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు శ్రీమతి తాళ్లూరి రాణి, దళిత విద్యార్థి నాయకులు కిషోర్ బేతపూడి నారాయణస్వామి చింతాటి వెంకన్న తదితరులు పాల్గొన్నారు

## తలారి రామలింగ భౌతిక కాయానికి నివాళు లర్పించిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం గుమ్మనూరు నారాయణస్వామి లు


గుంతకల్లు ప్రతినిధి, పల్లె రామాంజనేయులు(శుభోదయం న్యూస్):



గుంతకల్లు మండలానికి చెందిన తలారి రామలింగ ఇటీవల మృతి చెందగా, ఆయన భౌతిక కాయానికి శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం నివాళులు అర్పించారు. మరియు ఆయన సోదరుడు గుమ్మనూరు నారాయణస్వామి కూడా హాజరై, నివాళు లర్పించారు.తలారి రామలింగ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, ఈ దుఃఖకర సమయంలో కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. తలారి రామలింగ మృతి గుంతకల్లు ప్రాంతానికి తీరని లోటు అని పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు ధైర్యం కలగాలని ఆకాంక్షించారు.

## శ్రీ అన్నపూర్ణేశ్వర దేవి వ్యవస్థాపకుడు తలారి రామలింగ మృతి

గుంతకల్లు ప్రతినిధి, పల్లె రామాంజనేయులు (శుభోదయం న్యూస్):



శ్రీ శ్రీ అన్నపూర్ణేశ్వర దేవి వ్యవస్థాపకుడు తలారి రామలింగ శుక్రవారం గుండెపోటుతో మృతి చెందారు తలారి రామలింగ గుంతకల్లులో ప్రముఖ నాయకుడు గుంతకల్ పట్టణంలోనే గాక చుట్టుపక్కల గ్రామాల్లో కూడా ఆయనకు ఎంతో మంచి పేరు ఉంది మంచితనానికి ఆయన మరో పేరుగా నిలిచారు ఆయన మృతి పట్ల పలువురు సంతాపం ప్రకటించారు

## కబడ్డీ టోర్నమెంట్ బృందం కు విరాళం అందజేసిన వాల్మీకి సంఘం అధ్యక్షులు

రాయదుర్గం నియోజకవర్గం, రిపోర్టర్ - బసవరాజు శాస్త్రి(శుభోదయం న్యూస్):

కబడ్డీ టోర్నమెంటుకు విరాళం వితరణ రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి కిష్టప్ప కబడ్డీ టోర్నమెంట్ బృందం సభ్యులకు విరాళం అందించారు. శుక్రవారం రాయదుర్గం పట్టణంలోని లక్ష్మీ బజార్ లో ఉన్న హనుమాన్ టెక్స్టైల్స్ భవనంలో ఆ సంక్షేమ సేవా సమితి ఉపాధ్యక్షులు మలకన్న, సభ్యులతో కలిసి వాల్మీకి సంక్షేమ సేవా సమితి తరపున విరాళం అందజేశారు.రాయదుర్గం ఫ్రెండ్స్ ఆర్గనైజేషన్ కబడ్డీ బృందం సభ్యులు వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులను కలుసుకొని కబడ్డీ ఓపెన్ టోర్నమెంట్ నిర్వహణ విషయమై వివరించగా అందుకు సమ్మతించిన ఆయన రూ.10100లు విరాళం వితరణ చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ కబడ్డీ క్రీడలో రాణించి విజయం సాధించి రాయదుర్గం కు మంచి పేరు గడించాలని త్వరలో అందుకున్న కబడ్డీ బృందం సభ్యులకు సూచించారు. క్రీడలతో గుర్తింపు లభిస్తుందని తాలూకా స్థాయి నుండి రాష్ట్రస్థాయి, దేశ స్థాయిలో యువకులు క్రీడల్లో పాల్గొని తమ సత్తాను చాటి జన్మనిచ్చిన జన్మభూమి రుణం తీర్చుకోవాలని ఆయన యువకులకు తెలిపారు. క్రీడలకు వాల్మీకి సంక్షేమ సేవా సమితి ఆధ్వర్యంలో



తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన క్రీడా బృందం సభ్యులకు చెప్పారు. తాము అడిగిన తక్షణం టోర్నమెంట్ నిర్వహణకు విరాళమిచ్చి తమను ప్రోత్సహించినందుకు కబడి ఓపెన్ టోర్నమెంట్ బృందం సభ్యులు వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ సంక్షేమ సేవాసమితి యూత్ సభ్యులు హరీష్ కుమార్, నరేంద్ర, మీడియా సలహాదారులు తలారి మల్లయ్య, బోయపాటి ప్రకాష్, సభ్యులు అజయ్ టైలర్ రఘు, పై తోట శ్రీనివాసులు, రుద్ర, ప్రశాంత్, మిత్రులు న్యాయవాది సూర్యజాన్సన్ పాల్గొన్నారు.

## ఎస్సీ కమిషన్ చైర్మన్ ను మర్యాదపూర్వకంగా కలిసిన టిడిపి నాయకులు - చిరంజీవి

పోలవరం ప్రతినిధి(శుభోదయం న్యూస్ )



జీలుగుమిల్లి మండలం దర్భగూడెం గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు బుడిపూడి చిరంజీవి ఏపి ఎస్సీ కమిషన్ చైర్మన్ జవహర్ ను ఏలూరు లో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం చింతలపూడి టిడిపి మాజీ ఎమ్మెల్యే గంటా మురళి ఎస్సీ కమిషన్ చైర్మన్ జవహర్ కు, ఏలూరు ఎమ్మెల్యే భడేటి చంటి కు ముందుగా సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

## తిరుమల తిరుపతి దేవస్థానం వారిచే అంగ రంగ వైభవంగా జరిగిన శ్రీ శ్రీనివాస కల్యాణోత్సవము

ఏలూరు జిల్లా, జంగారెడ్డిగూడెం మండలం, నూజివీడు కిషోర్ బాబు (శుభోదయం న్యూస్):



జంగారెడ్డిగూడెం పట్టణంలో స్థానిక ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్, ఎంపీ పుట్టా మహేష్ కుమార్ యాదవ్ గార్ల మరియు కూటమి నాయకుల సారథ్యంలో తిరుమల తిరుపతి దేవస్థానం వారిచే సూర్య కిరణ్ ఫంక్షన్ హాల్స్ రాములమ్మ చెలక ప్రాంగణంలో జరిగిన శ్రీనివాస కళ్యాణం భక్తుల హృదయాలలో చెరగని ముద్ర వేసింది. తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి వచ్చిన ఉత్సవ విగ్రహాలతో ఈ కళ్యాణోత్సవం నేత్రపర్వంగా నిర్వహించారు. ముందుగా ఉభయ దేవేరులతో కూడిన కళ్యాణమూర్తికి ఐ.వి.రామాంజనేయులు ఇంటి వద్ద అభిషేకాలు విశేష అర్చన వంటి కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాద వినియోగం చేశారు.అనంతరం శోభాయాత్రగా కళ్యాణ వేదిక వద్దకు ఉత్సవ మూర్తులను తీసుకువచ్చి ప్రత్యేక అలంకరణలు గావించి గోదా పద్మావతి సమేత శ్రీనివాస కళ్యాణం వైభవంగా నిర్వహించారు. ముందుగా చింతలపూడి శాసనసభ్యులు జ్యోతి ప్రజ్వలన చేసి కళ్యాణోత్సవానికి నాంది పలికారు. అనంతరం తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి విచ్చేసిన వేద పండితుల ఆధ్వర్యంలో కల్యాణోత్సవ క్రతువు అంబరాన్ని అంటుకుంది. దాదాపు 30 జంటలు ఈ కళ్యాణోత్సవం లో పాల్గొని ఉభయ దారులుగా వ్యవహరించారు. కళ్యాణం అనంతరం భక్తులందరికీ కళ్యాణ అక్షింతలు ప్రసాదాల వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో వేలాదిగా భక్తులు పాల్గొనడం పట్ల నిర్వాహకులు ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమానికి ముందుగా ఏర్పాటు చేసిన భక్తిసంగీత విభావరి భక్తులను అలరించింది. కార్యక్రమ వ్యాఖ్యాతగా బ్రహ్మశ్రీ ఈమని శశి కుమార్ శర్మ వ్యవహరించి ఆద్యంతం హృద్యంగా కార్యక్రమాన్ని పరుగులు పెట్టించారు.ఈ కార్యక్రమం రాజాన సత్యనారాయణ, మహంకాళి రామ్మోహన్ రావు, అన్నాప్రగడ వీర రాఘవులు, పట్టణ అధ్యక్షులు కొండ్రెడ్డి కిషోర్, సీనియర్ నాయకులు మండవ లక్ష్మణ రావు, మాజీ జిల్లా అధికార ప్రతినిధి పెనుమర్తి రామ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు రావూరి కృష్ణ,ఐ.వీ.రామాంజనేయులు,అబ్బిన దత్తాత్రేయ, అల్లూరి రామకృష్ణ, బవిరిశెట్టి మురళీకృష్ణ నేతృత్వంలో కూటమి సభ్యులు, సేవా బృందాల సభ్యులు మరియు గ్రామ భక్త మహా జనులు విచ్చేసిన భక్తులకు విశేష సేవలు అందించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారని ఆహ్వాన కమిటి సభ్యులు తెలియజేశారు

## అశోక్ కుమార్ ను సన్మానించిన కోవ్వాసు జగదీశ్వరి, విజయ్ నాయక్ దంపతులు

పోలవరం ప్రతినిధి(శుభోదయం న్యూస్):




అరకు నియోజకవర్గం పెదబయలు మండల ఉపాధ్యక్షులు లక్ష్మీపురం సర్పంచ్, టిడిపి యువ నాయకులు అశోక్ కుమార్ గురువారం పోలవరం మండలం చేగుంటపల్లి శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి కార్యాలయంలో రాష్ట్ర ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు విజయ్ నాయక్ దంపతులను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కోవ్వాసు జగదీశ్వరి, విజయ్ నాయక్ దంపతులు అశోక్ కుమార్ కు సాలువా కప్పి సత్కరించారు. అనంతరం పార్టీ కార్యక్రమాలు, ప్రజా సమస్యలు, క్రీడల గురించి చర్చించారు.

## గ్రీవెన్స్ లో ఎమ్మెల్యే గిత్త.జయసూర్య కి వివిధ సమస్యలపై వినతిపత్రం సమర్పిస్తున్న డివిఎంసి మెంబర్ లింగాల నాగరాజు, ఇతర నాయకులు

పాములపాడు, మండల రిపోర్టర్ - జి.సాయి కృష్ణ (శుభోదయం న్యూస్):

పాములపాడు లోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్(ప్రజా సమస్యల పరిష్కార వేదిక) కార్యక్రమంలో ఎమ్మెల్యే- గిత్త.జయసూర్య, ఎంపీడీవో- ఎన్.చంద్రశేఖర్, డిప్యూటీ తహసిల్దార్- పఠాన్ బాబు, ఎస్సై పి.తిరుపాలు, తదితర అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో కలిసి ప్రజల సమస్యలపై వినతి పత్రాలు స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త.జయసూర్యకు నంద్యాల జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ లింగాల నాగరాజు వినతి పత్రం సమర్పించి విన్నవిస్తూ పాములపాడు మండలంలోని, మిట్టకందాల గ్రామంలోని సర్వే నంబరు-504లో సుమారు 104 ఎకరాల ప్రభుత్వ భూమినీ గ్రామంలోని ఎస్సీలు దాదాపుగా 50 సంవత్సరాల నుండి సాగు చేసుకుంటున్నా, అధికారులు ఇంతవరకు పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు చెయ్యలేదని అన్నారు. పట్టాదారు పాస్ పుస్తకాలు లేక సాగు చేసుకుంటున్న ఎస్సీ రైతులు సబ్సిడీ విత్తనాలు, క్రాప్ లోన్లు రైతు భరోసా లాంటి ప్రభుత్వం నుండి వచ్చే పథకాలు అందడం లేదని, అయితే తెలుగుదేశం ప్రభుత్వం రీసర్వే పేరుమీద రాష్ట్రవ్యాప్తంగా భూములను కొలతలు వేస్తున్నదని, మిట్టకందాల గ్రామంలో రీ సర్వే జరిగి నాలుగు నెలలైనా ఇంతవరకు సర్వే నంబర్ 504 గురించి రెవెన్యూ అధికారులు ఎలాంటి సమాచారం లేకుండా ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే ఈ విషయంపై తొందరగా నిర్ణయం తీసుకుని సాగు



చేసుకుంటున్న ఎస్సీ రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు చేసి ఆదుకోవాలని ఆయన కోరారు. అదేవిధంగా మండలంలోని నాయకులు, ప్రజలు ఇచ్చిన సమస్యల అర్జీలకు అధికారులు త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లు యాదవ్, మండల కన్వీనర్ జి.రవీంద్రారెడ్డి, తెలుగు యువత మండల అధ్యక్షుడు షేక్.కరీం భాష, మిట్టకందాల గ్రామ మాజీ సర్పంచ్ & మండల నాయకులు జి.హరి ప్రసాద్ యాదవ్, పాములపాడు సొసైటీ చైర్మన్ సి.గోవిందు, వేంపెంట సొసైటీ చైర్మన్ లక్ష్మీకాంతరెడ్డి, టిడిపి నాయకులు బోనపల్లె వినయ్ కుమార్, ఆదిరెడ్డి, తుమ్మలూరు గ్రామ సర్పంచ్ వి.వరప్రసాద్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ డి.ఖాజాబీ, ఐకెపి ఎపిఎం- ఉమామహేశ్వరి, వీఆర్వో శివన్న, ఎమ్మెల్యే గవర్నమెంట్ పిఏ- రవీంద్ర, తదితర ప్రభుత్వ శాఖల అధికారులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## కోడి పందాలు, పేకాట శిబిరాలు నిర్వహిస్తే కఠినమైన చర్యలు - ఎస్.ఐ పి చౌడయ్య

ఎర్రగొండపాలెం మండలం, రిపోర్టర్ నారాయణ (శుభోదయం న్యూస్):



సంక్రాంతి పండుగ సందర్భంగా యర్రగొండపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో కోడి పందాలు, పేకాట లకు ఎటువంటి అనుమతులు లేవని ఎక్కడైన కోడిపందేలు ,పేకాట నిర్వహించినట్లు తేలితే కఠిన చర్యలు తప్పవని యర్రగొండపాలెం సబ్ ఇన్స్పెక్టర్ పి చౌడయ్య హెచ్చరించారు , మండల పరిధిలో ఎక్కడైనా పేకాట, కోడి పందాలు నిర్వహిస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని అలాగే గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఇలాంటి శిబిరాలు నిర్వహిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు

## చత్రపతి శివాజీ త్రి శతజయంతి డిగ్రీ కళాశాలలో ఘనంగా జరిగిన సంక్రాంతి సంబరాలు

ఏలూరు జిల్లా, జంగారెడ్డిగూడెం మండలం, నూజివీడు కిషోర్ బాబు (శుభోదయం న్యూస్):

జంగారెడ్డిగూడెం ఛత్రపతి శివాజీ త్రి శతజయంతి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల ఉమెన్ ఎంపవర్మెంట్ శాఖ మరియు జంగారెడ్డిగూడెం మెట్ట ప్రాంత కాపు మహిళా సమాఖ్య వారి ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపల్ డా. ఎన్.ప్రసాద్ బాబు అధ్యక్షతన సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మహిళా సాధికారిక విభాగం, మెట్ట ప్రాంత కాపు మహిళా సమాఖ్య వారి ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులకు మ్యూజికల్ చైర్స్, టగ్ ఆఫ్ వార్, రంగోలి, సాంప్రదాయ వస్త్రాలంకరణ పోటీలను నిర్వహించడంతో పాటు ఆదివాసీ నృత్యాలు మొదలైన సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు మెట్ట ప్రాంత కాపు మహిళా సమాఖ్య తరఫున బహుమతులను ప్రధానం చేయడం జరిగింది,ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జెట్టి శైలజ మాట్లాడుతూ చదువుతోపాటు అన్ని కార్యక్రమాలలోనూ ముందుండాలని, మన సంస్కృతి సాంప్రదాయాలకు నిలయంగా నిలిచిన అతి పెద్ద పండుగ అయినటువంటి సంక్రాంతి సంబరాలలో సుమారు 150 మందికి పైగా పాల్గొనటం ఆనందనీయమని, పోటీలలో పాల్గొని గెలుపొందిన విద్యార్థులందరకూ, మరియు అత్యధిక మార్కులతో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు మెట్ట ప్రాంత కాపు మహిళ సమాఖ్య తరఫున బహుమతులను ప్రధానం చేస్తున్నందుకుగాను చాలా ఆనందిస్తున్నామని అన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డా. ఎన్. ప్రసాద్ బాబు మాట్లాడుతూ ముందుగా మెట్ట ప్రాంత కాపు మహిళా సమాఖ్య టీమ్ సభ్యులందరికీ కళాశాల తరఫున ధన్యవాదాలు తెలియజేశారు.పోటీలలో బహుమతులను పొందిన విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. ఈనాటి సంక్రాంతి సంబరాలను కళాశాలలో ముందుగానే మనం జరుపుకోవడం సమచితము అన్నారు భారతీయులు సంక్రాంతి సంబరాలు జరుపుకోవడం మన సంస్కృతిలో భాగమని ఈ సంక్రాంతి సంబరాలను వివిధ రాష్ట్రాల్లో వివిధ పేర్లతో జరుపుకుంటారు అని భారతదేశంలోనే సంక్రాంతి పండుగ అతిపెద్ద పండుగ అని మన సంస్కృతి సాంప్రదాయాలను ప్రతీక అని అన్నారు మనం భవిష్యత్తులో ఉద్యోగ వ్యాపార రీత్యా ఎక్కడ ఉన్నా సరే మన సంస్కృతి సాంప్రదాయాలను మర్చిపోకూడదని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మహిళా సాధికారిక విభాగ సమన్వయకర్త సిహెచ్ రమాదేవి మాట్లాడుతూ మూడు రోజులుగా కళాశాల ప్రాంగణంలో విద్యార్థులకు సంక్రాంతి సందర్భంగా అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని విద్యార్థులందరూ చాలా ఆసక్తి కనబరిచి పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగిందని కళాశాలలో దింసా నృత్యాన్ని ప్రదర్శించటానికి కూడా విద్యార్థులు ఎక్కువగా మక్కువ చూపుతున్నారని కాబట్టి విద్యార్థులను ప్రోత్సహించే ఉద్దేశంతో సంక్రాంతి సంబరాలలో భాగంగా అనేక పోటీలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించామని ఈ కార్యక్రమాలను పెద్ద ఎత్తున ఘనవిజయం సాధించాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కల్చరల్ కమిటీ సభ్యులు డా. పి సన్యాసిరావు, వి. హనుమంతరావు, కళాశాల వైస్ ప్రిన్సిపల్ బి.శ్రీనివాసరావు, ఐక్యూఎస్సి కోఆర్డినేటర్ డా. ఎం మధు, సీనియర్ అధ్యాపకులు టీ.వి. రాంబాబు, డా. సిహెచ్ బదరీ నారాయణ,డా. జి. వెంకట్ లాల్, డా. గాళ్ళ శ్రీనివాసరావు ఇతర అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

